ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 21 మార్చి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 341 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ


CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

### వ్యవసాయ అభివృద్ధికి ప్రణాళిక అవసరం: తుమ్మల



# సర్కారుపై దుష్ప్రచారం

**దళితులను, బీసీలను క్యాబినెట్ నుంచి తీసేస్తే పాలనపై పట్టు చిక్కినట్టా!?**
**రోజుకు 18 గంటలు పని చేస్తుంటే నాకు పట్టు రాలేదట**
**హుందాగా ఉంటే అర్థం చేసుకునేవాళ్లు ఉండాలిగా**
**మాకు మానవత్వం, విజ్ఞత ఉంది. మీకు అవి లేవు**
**11% వడ్డీకి అప్పు తెస్తే నేను దాన్ని 5 శాతానికి మార్పించా**
**నోటిఫికేషన్లు ఇచ్చి.. కేసులు వేసి భర్తీ చేయకుండా ఆపేశారు**
**బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ ధ్వజం**
**టెంపర్‌మెంట్ విషయంలో తగ్గేదే లేదని స్పష్టీకరణ**
**588 మందికి కారుణ్య.. 334 మందికి కొలువు పత్రాలు**



హైదరాబాద్, మార్చి 20 (అక్షరం న్యూస్):
"రేవంత్ రెడ్డికి పాలనలో పట్టు రాలేదని అంటున్నారు. దళితుడు రాజయ్యను, బలహీన వర్గాలకు చెందిన ఈటల రాజేందర్‌ను మంత్రివర్గం నుంచి తప్పిస్తే పట్టు వచ్చినట్లా!? వాళ్లను తీసేయడానికి సహేతుకమైన కారణం చెప్పి ఉంటే నీకు పట్టు ఉన్నట్లు! తప్పు చేసిన నీ సొంత మనుషులను అయినా లోపల వేయిస్తే పట్టు వచ్చినట్లు!? అంతే తప్ప.. పంచుకు తింటే పట్టు వచ్చినట్లా!?" అంటూ మాజీ సీఎం కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పదేళ్లు సచివాలయానికే రాని వ్యక్తికి పాలనపై పట్టు వచ్చిందని అంటున్నారని, ప్రతి రోజూ 18 గంటలు పని చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉన్న తనకు పట్టు రాలేదని అంటున్నారని విమర్శించారు. అప్పుడూ ఇప్పుడూ అధికారులు వాళ్లేనని, వ్యవస్థ కూడా అదేనని,

# ముదిరిన బెట్టింగ్ వ్యవహారం

**రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి సహా 25 మంది సినీ, టీవీ ప్రముఖులపై ఎఫ్ఐఆర్**
**విష్ణుప్రియ, రీతూచౌదరిని ప్రశ్నించిన పంజగుట్ట పోలీసులు**
**41 సీఆర్పీసీ నోటీసులు జారీ.. మళ్లీ 25న రావాలని ఆదేశం**
**తెలియక చేశా.. తప్పు తెలుసుకుని ఆపేశా: ప్రకాశ్‌రాజ్**
**నైపుణ్య ఆధారిత ఆటలకే విజయ్ దేవరకొండ**
**చట్టబద్ధమైన యాప్‌లకే ప్రమోషన్: రానా టీమ్ వివరణ**
**బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తే చర్యలు: ఫిలిం చాంబర్**






## మావోలకు గట్టి ఎదురుదెబ్బ... 22 మంది మృతి

ఛత్తీస్‌గఢ్, మార్చి 20: మావోయిస్టులకు మరోసారి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ - దంతేవాడ జిల్లా సరహిద్దులో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 22 మంది మావోయిస్టులు మృతి చెందారు. బీజాపూర్ – దంతేవాడ జిల్లా సరిహద్దులోని గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్‌కు జాయింట్ టీమ్ బయలుదేరింది. ఆపరేషన్ సమయంలో భద్రతబలగాలకు మావోయిస్టులు ఎదురుపడ్డారు. దీంతో ఈరోజు (గురువారం) ఉదయం 7 గంటల నుంచి మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య నిరంతర కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 22 మంది మావోయిస్టులు మరణించగా.. ఘటనస్థలంలో భారీగా ఆయుధాలు లభ్యమయ్యాయి. ఎన్‌కౌంటర్ స్థలం నుంచి భారీ మొత్తంలో ఆటోమేటిక్ ఆయుధాలు, మందుగుండు సామగ్రితో పాటు పద్దెనిమిది మంది నక్సలైట్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే బీజాపూర్ డీఆర్జీకి చెందిన ఒక సైనికుడు ఎన్‌కౌంటర్‌లో వీరమరణం పొందాడు. ఘటనా స్థలంలో ఎన్‌కౌంటర్, సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి

# ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తాం

**రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

ఖమ్మం, మార్చి 20 (అక్షరం న్యూస్):
రాష్ట్రం అప్పుల్లో మునిగి ఉన్నా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఖమ్మం జిల్లాలోని పెనుబల్లి మండలంలోని రామచంద్రాపురం గ్రామాన్ని మోడల్ గ్రామంగా ఎంపిక చేసి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసి, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో సరైన అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. గత 15



## అధికారం పోయిందన్న అక్కసుతోనే బీఆర్ఎస్ విషప్రచారం

**ఆ పార్టీ నేతల దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మరు**
**నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్**



## మహిళా సాధికారతకు అద్దం పట్టే సంబరాలు
# మిస్ వరల్డ్ పోటీలు

**మిస్ వరల్డ్ పోటీలకు ఆతిథ్యమివ్వడం తెలంగాణకు గర్వకారణం**
**తెలంగాణ సంస్కృతిని పరిచయం చేసే సువర్ణావకాశం**
**140 దేశాల నుంచి వస్తున్న అందాల భామలు**
**తెలంగాణ పేరు విశ్వవిఖ్యాతమయ్యే అవకాశం**
**రాజకీయాలకు అతీతంగా అందరు మద్దతు ఇవ్వాల్సిన సమయం**
**మిస్ వరల్డ్ కార్యక్రమం మీడియా సమావేశంలో మంత్రి జూపల్లి**



## మళ్లీ కొలువుల జాతర!

**55,418 పోస్టుల భర్తీకి రంగం సిద్ధం**
**అంగన్వాడీల్లో 14236.. జీపీవోలు 10954**
**వివిధ శాఖల్లో 30,228 ఖాళీల గుర్తింపు**
**ఈ 15 నెలల్లోనే 58,868 పోస్టుల భర్తీ**
**గ్రూప్ 1, 2, 3ల్లో ఎంపికైన 2,711 మందికి**
**త్వరలోనే నియామక పత్రాల అందజేత**



# సర్కారుపై దుష్ప్రచారం

మారింది కేవలం 11 మంది మంత్రులు మాత్రమేనని తెలిపారు. అప్పుడు కేసీఆర్, కేటీఆర్, హరీశ్ తదితరులు ఉంటే.. ఇప్పుడు రేవంత్, సీతక్క, భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు తదితరులు ఉన్నారని చెప్పారు. మరి మేం ఎక్కడ విఫలమయ్యామని నిలదీశారు. కొలువుల పండుగ పేరిట రవీంద్ర భారతిలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖలో 588 మందికి కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. అదేవిధంగా పురపాలక శాఖ, మిషన్ భగీరథ విభాగాల్లో పలు ఉద్యోగాలకు సంబంధించిన నియామక పత్రాలను అందజేశారు. 'బిల్డ్ నౌ' పోర్టల్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడారు. "నేను రాజకీయాల్లోకి వచ్చి 20 ఏళ్లు దాటింది. సీఎం అయ్యారు కాదా మారాలంటున్నారు. హుందాగా వ్యవహరించాలంటున్నారు. నేను హుందాగా వ్యవహరిస్తే.. అర్థం చేసుకునే వాళ్లు ఉండాలి కదా..?" అని వ్యాఖ్యానించారు. జానారెడ్డి పెద్ద మనిషిలా హుందాగా వ్యవహరించారని, ధృతరాష్ట్ర కౌగిలితో కేసీఆర్ ఆయన గౌరవాన్ని మంటగలిపారని ఆరోపించారు. మీ పాలనలో కోదండరామ్ తలుపులు పగులగొట్టించారని, మీలాగే మేం కూడా పోలీసులను ఆదేశిస్తే.. ఇళ్లలో నుంచి బయటకు రానీయకుండా తాళమేసి ఒంగోబెట్టి దంచరా? అని ప్రశ్నించారు. కేటీఆర్ తలుపులు పగులగొట్టి వీపులు వలగ దంచరా? అని మండిపడ్డారు. "పోలీసులకు మీరు చెప్పారు. నేను చెప్పలేదు. అలాంటి విధానానికి మేం వ్యతిరేకం. గడీల్లో దొరల్లాగా పెరగకపోవచ్చు. మాకు మానవత్వం ఉంది. మీకు అది లేదు. నేను విజ్ఞతను ప్రదర్శిస్తున్నా. అది మీరు చూపలేదు. మీకు మాకు అదే తేడా" అని స్పష్టం చేశారు.

ప్రజలకు నాపై కోపమెందుకు?

తనపై అన్ని వర్గాల ప్రజలు కోపంగా ఉన్నారని ప్రచారం చేస్తున్నారని, రుణ మాఫీ చేసినందుకు రైతులు, ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించినందుకు ఆడబిడ్డలు, 57 వేల ఉద్యోగాలు కల్పించినందుకు నిరుద్యోగులు కోపంగా ఉన్నారా అని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. ఎస్‌హెచ్‌జీ సంఘాలకు ఆర్టీసీ బస్సులు, సోలార్ విద్యుదుత్పత్తి కాంట్రాక్టు ఇస్తున్నందుకు కోపంగా ఉంటారా? అని ప్రశ్నించారు. అడ్డగోలుగా సంపాదించారని, ఆ డబ్బుతో ఇప్పుడు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నల్ల ధనాన్ని వాట్సాప్ వర్సిటీలో పెట్టుబడిగా పెట్టి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అందాల పోటీలు హైదరాబాద్‌లో ఎందుకని ఒకాయన అంటున్నారని, ఆయన బాధ అర్థం కావడం లేదు కానీ.. హైదరాబాద్‌కు, పర్యాటక రంగానికి ఇది అందివచ్చిన అవకాశమని చెప్పారు. 140 దేశాలకు చెందిన ప్రతినిధులు, 3000 చానళ్లు, పత్రికల ప్రతినిధులు రానున్నారని, రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాల్లో పర్యటిస్తారని, తద్వారా, ప్రపంచంలోనే హైదరాబాద్ ల్యాండ్ మార్క్ కానుందని స్పష్టం చేశారు. ఇంత మంచి సందర్భం వస్తే అభినందించాల్సిందిపోయి విమర్శలు చేయడం తగదని అన్నారు. "ఫార్ములా ఈ రేస్ ముసుగులో ప్రభుత్వ డబ్బులు కొల్లగొట్టావ్ సామీ.. ఉద్యమం ముసుగులో ఉన్నదంతా ఊడ్చుకుపోయే ఆలోచనలో మీరున్నారు. ప్రజాకోణంలో వారి సమస్యలు పరిష్కరించాలన్న ఆలోచనలో నేనున్నా. మీకు, నాకు తేడా ఇదే" అని వ్యాఖ్యానించారు.

11 శాతం వడ్డీతో అప్పులు తెచ్చారు..

"ప్రాజెక్టు డీపీఆర్ సమర్పిస్తే.. నాలుగైదు శాతం వడ్డీతో రుణాలిచ్చే సంస్థలు చాలా ఉన్నాయి. కానీ, కమీషన్ల కోసం.. డీపీఆర్ ఇస్తే దొంగతనం బయటపడుతుందని ఇంతకు ముందాయన 11 శాతం వడ్డీతో అప్పులు తెచ్చారు. దీనిపై నేను ఢిల్లీ వెళ్లి.. కాళ్లా వేళ్లా పడి దానిని 5 శాతం వడ్డీకి రీస్ట్రక్చర్ చేయించాను" అని సీఎం రేవంత్ చెప్పారు. ఇతర అప్పులనూ ఇలాగే పునర్వ్యవస్థీకరణ చేయిస్తున్నానన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు లక్షన్నర కోట్ల అప్పు కూడా 11 శాతం వడ్డీతో తెచ్చారని మండిపడ్డారు. తెలంగాణ పేరు గొప్పగా ఉందని, కానీ ఇప్పుడు అప్పు పుట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లలో 8 లక్షల కోట్ల అప్పు చేశారని, ఏడాదిలోనే తాను 88 వేల కోట్ల అసలుబీ 64 వేల కోట్ల మిత్తి కలిపి రూ.1.53 లక్షల కోట్లు చెల్లించాల్సి వచ్చిందని వివరించారు. ఆ డబ్బులే ఉంటే 75 లక్షల మంది రైతులకు రుణ మాఫీ, 30 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఇచ్చి ఇళ్లు కట్టించేవాడినని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 61 ఏళ్లకు పెంచి రూ.8 వేల కోట్ల బకాయిలు పెట్టి పోయారని, వారి బాధలు చూసి నెలకు రూ.200 కోట్ల చొప్పున సర్దుబాటు చేస్తున్నానని చెప్పారు. ఇసుకలో అవినీతికి పాల్పడి రూ.7000 కోట్లు దోచేశారని, తాము ఆన్‌లైన్ విధానం పెట్టి ఇంటికే ఇసుక వచ్చేలా చేశామని, ప్రభుత్వానికి ఆదాయమూ పెరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం రికార్డుల్లో చేర్చకుండా పెద్దోళ్ల నిర్మాణాలకు అడ్డదారిలో అనుమతులిచ్చిందని, భూమి చెరువులో ఉందా? నాలాలో ఉందా!? ప్రభుత్వానిదా? ప్రైవేటుదా అని చూడకుండా ఆమోదం తెలిపిందని తప్పుబట్టారు. తాము తీసుకొచ్చిన బిల్డ్ నౌ పోర్టల్ ద్వారా ఎంత పెద్దోడయినా నిబంధనల ప్రకారం నిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకోవలసిందేనని చెప్పారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలు

# అమలు చేస్తాం

నెలలుగా ఇందిరమ్మ పాలనలో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తోందని తెలిపారు. ప్రతి పేదవాడికి అండగా నిలిచే విధంగా ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో అప్పుల్లో ఉన్నా

%రాష్ట్రం అప్పుల బాదుడులో ఉన్నప్పటికీ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిలోనే 57,626 ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో పది లక్షల రూపాయల వరకూ ఉచిత వైద్యం అందిస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే

# మళ్లీ కొలువుల జాతర!

**హైదరాబాద్, మార్చి 20 (అక్షరం న్యూస్):**

నిరుద్యోగులకు శుభవార్త! రాష్ట్రంలో కొలువుల జాతర జోరందుకుంది! త్వరలో మరో 55,418 పోస్టులను భర్తీ చే సేందుకు సర్కారు రంగం సిద్ధం చేస్తోంది. వీటిలో మహిళా, శిశు సంక్షేమ శాఖలోని 6,399 అంగన్వాడీ టీచర్, 7,837 హెల్పర్ పోస్టులు, రెవెన్యూ శాఖలో 10,954 గ్రామ పరిపాలన అ?ధికారుల (జీపీవో) నియామకాల భర్తీకి కార్యాచరణ ప్రారంభమైంది. ఇవి కాకుండా వివిధ శాఖలన్నింటిలో కలిపి మరో 30,228 పోస్టులను భర్తీ చేయాలని ఆయా శాఖల అధికారులు గుర్తించారు. వీటి భర్తీ దిశగా సర్కారు అడుగులు వేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత 2023 డిసెంబరు నుంచి ఇప్పటి వరకు వివిధ శాఖల్లో 58,868 పోస్టులను భర్తీ చేసింది. ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న కారుణ్య నియామకాలు కూడా వీటిలో ఉన్నాయి. అడ్డంకులన్నిటినీ తొలగించి రాష్ట్ర ప్రభుత్వం వీటిని భర్తీ చేయడం విశేషం. అలాగే, గ్రూప్–1, 2, 3ల్లో ఎంపికైన 2,711 మందికి త్వరలోనే నియామక పత్రాలు ఇవ్వనున్నారు. ఈ ప్రక్రియ కూడా పూర్తయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ 15 నెలల కాలంలోనే 61,579 పోస్టులను భర్తీ చేసినట్లు అవుతుంది. ఇక, 55,418 పోస్టులకూ నోటిఫికేషన్లు ఇచ్చి వాటిని కూడా భర్తీ చేస్తే.. నియామకాల సంఖ్య 1.16 లక్షలను దాటనుంది. నిజానికి, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు పదవీ విరమణ వయసును 65 ఏళ్లుగా నిర్ణయించడంతో రిటైర్ అయ్యేవారి స్థానంలో కొత్తవారిని నియమించడంతోపాటు ఖాళీ స్థానాలను కూడా భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే.

అర్హతలు కలిగిన హెల్పర్లకు టీచర్లుగా పదోన్నతి కల్పించనున్నారు. మొత్తంగా 14,236 పోస్టుల భర్తీకి సంబంధించిన ఫైలుపై ఆ శాఖ మంత్రి సీతక్క ఇప్పటికే సంతకం చేశారు కూడా. దాంతో త్వరలోనే ఆయా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు జారీ కానున్నాయి. అలాగే, గ్రామ పరిపాలన అ?ధికారి (జీపీవో)

## అధికారం పోయిందన్న అక్కసుతోనే బీఆర్ఎస్

# విషప్రచారం

మండలం మట్టపల్లి క్షేత్రంలోని ఆర్యవైశ్య సత్రంలో గురువారం జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మంత్రి ఉత్తమ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రకృతి విపత్తుపైనా బీఆర్ఎస్ నాయకులు

నోటిఫికేషన్లు ఇచ్చి ఆపేశారు

తాము నోటిఫికేషన్లు ఇచ్చామని, వాటినే రేవంత్ రెడ్డి భర్తీ చేస్తున్నాడని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారని, కానీ, నోటిఫికేషన్లు ఇచ్చి దొడ్డిదారిన వాటిపై కేసులు వేయించి భర్తీ చేయకుండా ఆపేశారని సీఎం రేవంత్ ధ్వజమెత్తారు. కొన్నిటికి పరీక్షలు నిర్వహించకుండా.. ఫలితాలు విడుదల చేయకుండా.. కోర్టు చిక్కు ముడుల్లో ఇరుక్కోవడంతో నియామకాలు నిలిచిపోయాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత దీన్నే ప్రధాన సమస్యగా తీసుకుని 15 నెలల్లోనే 57,924 ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చామని వివరించారు. 30, 40 రోజుల్లోనే గ్రూప్ 1, 2, 3 నియామకాలను పూర్తి చేస్తామని చెప్పారు. బీఆర్ఎస్ వాళ్లు ఉద్యోగాలు ఇవ్వలేదని, తాను పని చేయకుండా కాళ్లల్లో కట్టెలు పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు.

నాలో మానవత్వం ఉంది

"కారుణ్య నియామకాలు మీ హక్కు. గత ప్రభుత్వం వీటిని చేపట్టకపోవడంతో మీరు పదేళ్లు నష్టపోయారు. వాళ్లలో మానవత్వం లేదు. నాలో ఉంది. కాబట్టే... జాబ్ క్యాలెండర్‌తోపాటు కారుణ్య నియామకాలు కూడా చేపట్టాలని నిర్ణయించా" అని సీఎం రేవంత్ అన్నారు. కేసీఆర్ బిడ్డ, బంధువు ఎన్నికల్లో ఓడిపోతే ఆరు నెలలు తిరక్కుండానే కారుణ్య నియామకాలు ఇచ్చుకున్నారని, కానీ, 20, 30 ఏళ్లు ప్రభుత్వానికి సేవ చేసి మరణించిన వారి కుటుంబాల్లోని పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలన్న సోయి వాళ్లకు లేదని దుయ్యబట్టారు. కేసీఆర్ నిర్లక్ష్యం చేసిన వాటిపై దృష్టిపెట్టి.. పేద కుటుంబాల్లో ఆనందం కలిగించేందుకు పాటుపడుతున్నామని చెప్పారు.

టెంపర్‌మెంట్‌లో తగ్గేదే లేదు

"తొలిసారి ఉద్యోగ నియామక పత్రం పొందడం, బాధ్యతలు చేపట్టడం మధుర జ్ఞాపకం. నేను కూడా తొలిసారి జడ్పీటీసీగా గెలిచి బాధ్యతలు చేపట్టినప్పుడు ఎంతో ఆనందమేసింది. సీఎం అయినప్పటి కంటే అప్పుడే ఎక్కువ సంతోషం పొందా" అని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. కొత్తగా ఉద్యోగంలో చేరుతున్న వారు ప్రజల కోసం పని చేయాలని, ప్రభుత్వ ఉద్యోగి 30 ఏళ్లలో గరమ్, నరమ్, బేషరమ్‌గా మారతారన్న నానుడిలోకి చేరవద్దని సూచించారు. అందరిలా కాకూడదనే 20 ఏళ్లయినా రాజకీయాల్లో తన టెంపర్‌మెంట్ మార్చుకోలేదని, మొదటి రోజు నుంచీ నైపుణ్యాలు పెంచుకుంటున్నానని, టెంపర్‌మెంట్‌లో మాత్రం ఏమాత్రం తగ్గేదేలేదని చెప్పారు.

నాడు కేసీఆర్‌కుటుంబానికే ఉద్యోగాలు వచ్చాయి: సీతక్క

హైదరాబాద్ సిటీ: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగా 57 వేలకుపైగా ఉద్యోగ నియామకాలు చేపట్టిన ఘనత ఒక్క రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందని మంత్రి సీతక్క కొనియాడారు. ప్రజాక్షేత్రంలో ఓడిపోయిన కుటుంబ సభ్యులకు కేసీఆర్ కొలువులు ఇచ్చారేగానీ కారుణ్య నియామకాలు చేపట్టి పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబాలకు భరోసా కల్పించలేదని, యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదని విమర్శించారు. గురువారం రవీంద్రభారతి వేదికగా ప్రజాపాలనలో కొలువుల పండుగ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన మంత్రి సీతక్క మాట్లాడారు. కాగా, ప్రజాపాలనలో కొలువుల పండుగ కార్యక్రమంలో భాగంగా పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖలలో మొత్తం 922 మందికి నియామక పత్రాలు అంజేశారు. ఇందులో 588 కారుణ్య నియామకాలు ఉన్నట్లు ప్రతినిధులు తెలిపారు.

ఉత్తరాది వాళ్లు ఉద్యోగాల కోసం వస్తున్నారేం!?

దేశంలో అభివృద్ధి అంతా హైదరాబాద్, చెన్నై, బెంగుళూరుకు చేరింది. గుజరాత్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి ఉద్యోగావకాశాల కోసం దక్షిణాది రాష్ట్రాలకు వస్తున్నారు. దేశాన్ని అభివృద్ధి చేశామని ప్రధాని మోదీ చెబుతున్నారు. పదేళ్లు ప్రధానిగా చేశారు. వేరే ప్రాంతాల వారు ఉద్యోగాల కోసం మీ దగ్గరకు ఎందుకు రావడం లేదు. అభివృద్ధి మేం సాధించినట్లా..? మీరు సాధించినట్లా.. మోదీ నా ప్రశ్నకు సమాధానం చెప్పాలి.

ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభిస్తామని వెల్లడించారు. దేశ చరిత్రలోనే తొలిసారి సన్న బియ్యానికి 500 రూపాయల బోనస్ అందించిన ప్రభుత్వం తమదేనని తెలిపారు.

గత ప్రభుత్వ పాలనలో ఎన్నో అక్రమాలు

గత ప్రభుత్వ పాలనలో ఎన్నో అక్రమాలు జరిగాయని, వాటిని సరిచేస్తూ అప్పులను తీర్చుతున్నామని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. మళ్లీ అధికారంలోకి వస్తామంటూ కలలు కంటున్నారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై మండిపడ్డారు. రామచంద్రాపురం గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టినట్టు మంత్రి వెల్లడించారు. ఇంకా మిగిలిన అర్హులందరికీ ఇళ్ల మంజూరుకు సంబంధించి అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. ఫారెస్ట్ , ప్రైవేట్ భూముల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మాజీ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టుపై అలసత్వం వహించిందని విమర్శించిన పొంగులేటి, ప్రస్తుత ప్రభుత్వం ఆ పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లిందని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే చెరువులు నిండుగా ఉండేలా నీటి సరఫరా నిరంతరంగా ఉంటుందని, రైతులకు సాగునీటి కోసం ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలు గమనించి, భవిష్యత్తులో జరిగే ఏ ఎన్నికల్లోనైనా ఇందిరమ్మ ప్రభుత్వానికి మద్దతు తెలియజేయాలని మంత్రి పొంగులేటి ప్రజలను కోరారు.

పేరుతో 10,954 పోస్టులను భర్తీ చేయాలని ఇటీవల నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించిన విషయం తెలిసిందే. వీటి భర్తీ ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కానుంది. అయితే, గతంలో వీఆర్వోలుగా పని చేసి ప్రస్తుతం వివిధ శాఖల్లో ఉంటున్న వారిలో దాదాపు 6000 మందిని ఇప్పుడు జీపీవోలుగా నియమించన్నారు. మిగిలిన 4 వేలకుపైగా పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయనున్నారు. ఇక, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్కిల్ యూనివర్సిటీ, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్ ఇనిస్టిట్యూట్‌లను ఏర్పాటు చేయడంతోపాటు ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీ)గా మార్చింది. వీటిలో అవసరమైన పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది. అలాగే, ఆర్థిక, న్యాయ శాఖ, సచివాలయం, సమీకృత గురుకులాలు తదితరాలన్నిటిలో కలిపి దాదాపు 30,228 పోస్టులను భర్తీ చేయాల్సి ఉంటుందని ఆయా శాఖలు ఇప్పటికే గుర్తించి, అ వివరాలను ప్రభుత్వానికి నివేదించినట్టు తెలిసింది. వీటి భర్తీకి ఆర్థిక శాఖతో చర్చలు జరిపి ఆ తర్వాత శాఖలవారీగా నోటిఫికేషన్లు జారీ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనున్నట్టు సమాచారం.

నెలల సమయంలోనే నోటిఫికేషన్లు, భర్తీలు

గత ప్రభుత్వ హయాంలో గ్రూప్–1 పరీక్షకు నోటిఫికేషన్లు విడుదల చేసినా.. ప్రశ్న పత్రాలు లీక్ అయ్యాయన్న కారణంగా రెండుసార్లు రద్దయ్యాయి. ఆ తర్వాత ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం పోస్టుల సంఖ్యను పెంచి 563 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇక, గ్రూప్–2 పోస్టుల భర్తీకి కూడా గత ప్రభుత్వ హయంలోనే నోటిఫికేషన్ ఇచ్చినా.. వివిధ కారణాలతో రద్దయింది. వీటికి మరికొన్ని పోస్టులను జత చేసి 783 గ్రూప్–2 ఖాళీల భర్తీకి కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. ఇక, గ్రూప్–3 కింద 1,365 పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ ఇచ్చి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించింది. ఫలితంగా, గ్రూప్–1, 2, 3ల్లో మొత్తం 2,711 పోస్టులకు వరుసగా నోటిఫికేషన్లు జారీ చేయడమే కాకుండా నెలల సమయంలోనే ఫలితాలనూ విడుదల చేసింది. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వడమే తరువాయి. మరోవైపు, వివిధ శాఖల్లో 922 పోస్టులకు సంబంధించి గురువారం సీఎం రేవంత్‌రెడ్డి నియామక పత్రాలు అందించారు. వీటిలో 582 పోస్టులు కారుణ్య నియామకాలు కావడం గమనార్హం.

దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలను మోసం చేసేందుకే కొందరు నాయకులు పర్యటనలు చేస్తున్నారని కేటీఆర్‌ను పరోక్షంగా విమర్శించారు.

రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో అన్నివర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసిందని వివరించారు. ఉగాది రోజున సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించేందుకు సీఎం రేవంత్ రెడ్డిని మట్టపల్లి క్షేత్రానికి ఆహ్వానించామని చెప్పారు. సీఎం పర్యటన అధికారికంగా ఖరారు కావాల్సి ఉందన్నారు. ఉగాది సందర్భంగా ప్రతి ఒక్కరికీ ఆరు కిలోల నాణ్యమైన బియ్యం అందిస్తామని చెప్పారు. అంతకముందు మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిర్వహించిన పూజల్లో మంత్రి ఉత్తమ్ పాల్గొన్నారు. అనంతరం సీఎం సభకు స్థలాన్ని పరిశీలించారు.

# భారీ ఎన్‌కౌంటర్

ఇక... వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బతగులుతోంది. ఆపరేషన్ ఖగార్ పేరుతో మావోయిస్టు పార్టీని పూర్తిగా నిర్మూలించేందుకు చేపట్టిన ఆపరేషన్ దూకుడుగా కొనసాగుతోంది. ఈరోజు బీజాపూర్‌లో అతిభారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఇప్పటి వరకు 22 మంది మావోలు హతమవగా.. ఇంకా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనా స్థలం చుట్టూ సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది.

దేశంలో మావోయిస్టు పార్టీలను వచ్చే ఏడాది మార్చి 31 నాటికి పూర్తిగా నిర్మూలిస్తామన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా (%ఖఅఆశీఅ ఎశీఎవ వీఅఅఆరవతీ-ూఎఠ్ రాష్ట్రుష్ట్ర%) శపథంలో భాగంగా గత ఏడాది జనవరిలో ఆపరేషన్ కగార్ మొదలైంది. ఇప్పటి వరకు 300లకు పైగా మావోయిస్టులు హతమైనట్లు కేంద్ర హోంశాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణ సరిహద్దుగా ఉన్న బీజాపూర్ జిల్లాలో పెద్దఎత్తున ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. ముఖ్యంగా మావోయిస్టు కంచుకోటగా ఉన్న బస్తర్ ప్రాంతమే టార్గెట్‌గా ఆపరేషన్ కొనసాగుతోంది. అటు తెలంగాణలో కూడా భారీ హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఛత్తీస్‌గఢ్‌లో భారీగా అణచివేత ఉండటంతో తెలంగాణలో మావోయిస్టులు ప్రవేశించకుండా గ్రేహౌండ్స్ బలగాలు కూంబింగ్ చేస్తున్నారు.

# ముదిరిన బెట్టింగ్ వ్యవహారం



**హైదరాబాద్, మార్చి 20 (అక్షరం న్యూస్):**

ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, క్యాసినో యాప్‌ల ప్రచారానికి సంబంధించి.. సినీ నటులు విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, మంచు లక్ష్మి, నిధి, అగర్వాల్, ప్రణీత, అనన్య నాగళ్ల సహా 25 మంది సినీ, టీవీ ప్రముఖులపై మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మియాపూర్‌కు చెందిన ఫణీంద్రశర్మ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు వీరిపై భారతీయ న్యాయసంహితలోని సెక్షన్ 318(4), 112 రెడ్ విత్ 49, తెలంగాణ స్టేట్ గేమింగ్ యాక్ట్‌లోని 3, 3(ఏ), 4 సెక్షన్లు, ఐటీ చట్టంలోని 66(డీ) సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారు. సినీ ప్రముఖులు పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుని ఈ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నారని.. వారిని అభిమానించే యువత వారి మాటలు నమ్మి ఈ యాప్స్‌లో పెట్టుబడులు పెట్టి నష్టపోయారని, ఇంతమంది నష్టపోవడానికి కారణమైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఫణీంద్రశర్మ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. బెట్టింగ్‌యాపల వల్ల అనేకమంది పలు విధాల నష్టపోయారని.. ఆర్థిక ఇబ్బందుల పాలై ఆత్మహత్యాయత్నం కూడా చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను కూడా బెట్టింగ్ యాప్‌ల గురించి యువత మాట్లాడుకునే సమయంలో విని, ఆకర్షితుడినై బెట్టింగ్‌లో పెట్టుబడులు పెట్టడానికి ప్రయత్నించి.. బంధువులు సర్దిచెప్పడంతో ఆగిపోయానని ఫిర్యాదులో వివరించారు.

1

## వ్యవసాయ అభివృద్ధికి ప్రణాళిక అవసరం: తుమ్మల

**హైదరాబాద్, మార్చి 20 (అక్షరం న్యూస్):**

కేంద్ర ప్రభుత్వం, జర్మనీ ప్రభుత్వాల సహకారంతో రాష్ట్రంలో వ్యవసాయ రంగం అభివృద్ధికి కొత్త ప్రణాళికలు చేపట్టాల్సిన అవసరం ఉందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సిరిసిల్ల జిల్లా వేములవాడలో పైలట్ ప్రాతిపదికన హెచ్‌హెచ్ఐ, జర్మనీ సంస్థ సహకారంతో చేపడుతున్న పరిశోధనల్లో భాగంగా... 3 ఆహారశుద్ధి యూనిట్ల నుంచి 55 మంది రైతులను ఎంపిక చేసి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టును రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించి రైతులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయంలో గురువారం జర్మన్ ప్రతినిధులతో నిర్మహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

వ్యవసాయ రంగంలో నూతన సాంకేతికత, మార్కెటింగ్, డిజిటల్ వ్యవసాయ అభివృద్ధి, కూలీల ఖర్చు తగ్గింపు, దిగుబడి పెంపు, డ్రోన్లతో నేలసారాన్ని పరీక్షించటం, వాతావరణ పరిస్థితులపై అధ్యయనం వంటి అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. జర్మనీ ప్రభుత్వంతో కలిసి ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, అగ్రి–హబ్ అధికారులకు సూచించారు. తెలంగాణ రైతులను జర్మనీ పంపించి శిక్షణ ఇప్పించాల్సి ఉందని అన్నారు.

# మహిళా సాధికారతకు అద్దం పట్టే సంబరాలు మిస్ వరల్డ్ పోటీలు

మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్‌లో నిర్వహించడం గర్వంగా ఉందన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు,. ఇది మహిళా సాధికారతకు అద్దం పట్టే సంబరాలు అని, ప్రపంచ దేశాల నుంచి రాబోయే అతిథులకు తెలంగాణ సంస్కృతిని పరిచయం చేసేందుకు ఇదొక గొప్ప అవకాశం అని ఆయన వ్యాఖ్యానించారు.

హైదరాబాద్ మిస్ వరల్డ్ 2025 పోటీలకు ఆతిథ్యమివ్వనుంది. మే 7 నుండి 31వ తేదీ వరకు జరగనున్న ఈ అంతర్జాతీయ అందాల పోటీల్లో సుమారు 140 దేశాలకు చెందిన అందాల భామలు పాల్గొనబోతున్నారు. తెలంగాణను అంతర్జాతీయంగా గుర్తింపును తెచ్చే ఈ వేదిక, రాష్ట్ర పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయనుంది. ఈ పోటీల సందర్భంగా, మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే అందాల భామలు మే నెలలో తెలంగాణలోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించనున్నారు. తెలంగాణ సంస్కృతి, వారసత్వ సంపద, అభివృద్ధిని వీరు ప్రపంచానికి తెలియజేయనున్నారు. అలాగే ఈ పోటీల నిర్వహణకు రేవంత్ ప్రభుత్వం రూ.250 కోట్ల రూపాయిలను కేటాయించింది..

ఈ నేపథ్యంలో ఈ పోటీల ఏర్పాటు గురించి వివరించేందుకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి జూపల్లితో పాటు టూరిజం శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈఓ జూలియా మోర్లీ, 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి లు పాల్గొన్నారు..

ముందుగా జూపల్లి మాట్లాడుతూ, సంస్కృతి, సంప్రదాయాలకు తెలంగాణ నెలవని అన్నారు. "ఇది చరిత్రాత్మక కార్యక్రమం. కొత్త రాష్ట్రంలో కొత్త కార్యక్రమం జరుగుతోంది. మహిళల ఆత్మ సౌందర్యాన్ని సెలబ్రేట్ చేయడం మిస్ వరల్డ్ పోటీల ఉద్దేశం. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర గొప్పది. రాష్ట్రంలో అన్ని రంగాల వారికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ప్రపంచానికి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆహారం, పర్యాటక అందాలను తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయి. దక్షిణ కొరియాలో స్క్విడ్ గేమ్, బీటీఎస్ బ్యాండ్ లాంటివి ఆ దేశానికి ఎంతో ఉపయోగపడ్డాయి. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణకు పేరు ప్రఖ్యాతులతో పాటు ఆర్థికంగానూ వృద్ధి సాధిస్తుందని భావిస్తున్నాం. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, ప్రపంచస్థాయి పెట్టుబడులు ఆకర్షించేందుకు ఇది మంచి అవకాశం. రాష్ట్ర ఆదాయం కూడా పెరుగుతుంది. అందాల పోటీలను మహిళా సాధికారతకు ప్రతీకగా చూడాలి. ప్రభుత్వంపై విమర్శలకు, రాజకీయ కోణంలోనే మిస్ వరల్డ్ పోటీలను చూడటం సరికాదు. 140 దేశాల నుంచి పోటీదారులు వస్తారు. వారితో పాటు దేశవిదేశాలకు చెందిన వేల మంది చేరుకుంటారు. తెలంగాణ గురించి ప్రపంచానికి చెప్పేందుకు ఇది మంచి అవకాశం. ఈ వేదికతో రాష్ట్ర పర్యాటక రంగానికి రాబడి పెరుగుతుంది" అని జూపల్లి కృష్ణారావు అన్నారు.

2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా మాట్లాడుతూ నమస్తే ఇండియా అంటూ తెలుగులో సంబోధించారు.. అనంతరం ఆమె ఇంగ్లీష్ లో మాట్లాడుతూ, తెలంగాణలో చాలా దేవాలయాలను సందర్శించానని చెప్పారు.. ఆధ్యాత్మిక చింతన తనను ఎంతగానో ఆకట్టుకుందన్ని చెప్పారు. అని రాష్ట్రాలు, దేశాలు కలసి జీవిస్తున్న మినీ ప్రపంచం లాంటి హైదరాబాద్ ఈ ఏడు మిస్ వరల్డ్ పోటీలకు అతిథ్యమివ్వడం మరింత సంతోషంగా ఉందన్నారు..టూరిజం శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ మాట్లాడుతూ, ఈ ఈవెంట్ రాకతో హైదరాబాద్ కే అందం వచ్చిందని అన్నారు..తెలంగాణను త్రిలింగ దేశమని, తెలుగు భాషకు పుట్టినిల్లు తెలంగాణ అని పేర్కొన్నారు.. ఇటువంటి చోట మహిళ సాధికారతకు అద్దంపట్టే ఈ పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

# సజావుగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించాలి

**రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా**
**మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు 10వ తరగతి పరీక్షల నిర్వహణ**
**10వ తరగతి పరీక్షల నిర్వహణ పై రివ్యూ నిర్వహించిన రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా**






**పెద్దపల్లి , ప్రతినిధి మార్చి- 20 అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలను నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సజావుగా నిర్వహించాలని లిరాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణాలి అన్నారు.గురువారం రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా హైదరాబాద్ నుంచి పదవ తరగతి పరీక్షల నిర్వహణ పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్లి లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిరాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ,లి తెలంగాణ రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాల తరలింపు సమయంలో తప్పనిసరిగా బందోబస్తు ఉండాలని, ఎక్కడ ఎటువంటి లీకేజీ లకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు జరిగే 10వ తరగతి పరీక్షల షెడ్యూల్ ఉందని తెలిపారు.పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో అంతరాయం ఉండవద్దని అన్నారు . విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని అన్నారు .ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది , ఆశా సిబ్బంది, అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లు పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పెద్దపల్లి జిల్లాలో 10వ పరీక్షలకు 7393 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, వీరి కోసం 41 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అన్నారు. పరీక్షల నిర్వహించే సిబ్బంది, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లైయింగ్ స్క్వాడ్లకు శిక్షణ అందించామని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# సోదర భావాన్ని స్నేహ తత్వాన్ని పెంపొందించేవి ఇఫ్తార్ విందులు

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు సంకుబాపన అనుదీప్.**




**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 20 / అక్షరం న్యూస్ -**

మనిషి మంచి వాడిగా మానవతా విలువలు కలిగిన మహోన్నతుడిగా మారాలన్నదే ఉపవాసాల అసలు ఉద్దేశ్యం. అలాంటి వారు తమ జీవితాలను సత్యం, న్యాయం, ధర్మం అనే పునాదుల మీద తమ జీవిత సౌధాలన్ని నిర్మింప చేసేదే ఉపవాస వ్రతమని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సంకు బాపన అనుదీప్ అన్నారు, గురువారం సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని రుద్రంపూర్ మజీద్ లో పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగా జమున తహజీబ్ మన సంస్కృతిలో ఒక భాగం అని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అనేవారని కానీ నేడు కొందరు మతాల మధ్య విద్వేషం సృష్టించి లాభపడాలని చూస్తున్నారని అది మంచి పద్ధతి కాదని పండుగలు ఏమైనా అందరం కలిసికట్టుగా చేసుకుంటేనే బాగుంటుందని తమ పార్టీ ఎప్పటికీ సెక్యులర్ పార్టీ అని దీనిలో ఎలాంటి సందేహం లేదని ఆయన అన్నారు. 30 రోజులపాటు ఉపవాస దీక్షను చేస్తున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు, అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి అనే నానుడితో అందరు అలవర్చుకుంటే బాగుంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు గూడెల్లి యాకయ్య, కలకోటి ఐలయ్య, బావు సతీష్, అజార్, ఉమర్ జమాతే ఇస్లామీ హింద్ సభ్యులు అబ్దుల్ బషీద్, ముస్లిం సోదరులు కరీం, సోను సాబ్, యాకూబ్, సమీర్, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణతో దేశానికి ఆదర్శంగా తెలంగాణ.

**30 ఏళ్ళ వర్గీకరణ పోరాటానికి దారి చూపిన కాంగ్రెస్.**
**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మకం.**
**పార్లమెంటులో ఆమోదానికి సమన్వయంతో పోరాటం.**
**11ఏళ్ళలో తెలంగాణకు బీజేపీ చేసిందేమీలేదు.**

**పెద్దపల్లి టౌన్ మార్చి 20 అక్షరం న్యూస్**

సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో చట్టబద్దత కల్పించి దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ, బిసిలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం పట్ల పెద్దపల్లి చేకురాయి క్రాస్ నుండి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ఈ సందర్భంగా జెండా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ మాదిగ ఉపకులాలు చేసిన పోరాటానికి దారిచూపిన ఘనత కాంగ్రెస్ దేనన్నారు సుప్రీం కోర్టులో రాష్ట్ర ప్రభుత్వ పేరు ప్రఖ్యాతులు గల 4 గురు న్యాయవాదులను నియమించి 7 గురు న్యాయమూర్తుల ధర్మాసనానికి బలమైన వాదనలు వినిపించి 6 గురు న్యాయమూర్తులు వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం తీర్పు వచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేశారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణతో మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం జరిగిందన్నారు. అందరినీ సమన్వయం చేస్తూ ఎస్సీ వర్గీకరణకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి మండలికి కృతజ్ఞతలు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగం మేరకు రాష్ట్రంలో షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ ద్వారా ఎస్సీలను 3 భాగాలుగా విభజించిన 15 శాతం రిజర్వేషన్లు వాటా తేల్చామని అన్నారు.

లి95 ఏళ్ళ తర్వాత రాష్ట్రంలో బీసీ కులగణనలి

1930లో బ్రిటీష్ కాలంలో కుల గణన జరిగిందని, 95 ఏళ్ళ తర్వాత తెలంగాణలో బీసీ కులగణన నిర్వహించడం చారిత్రాత్మకమన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించారని తెలిపారు. బీసీ బిల్లును కేంద్రానికి పంపి పార్లమెంటులో చట్టబద్దత పొందేవరకు పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ పోరాడాలని కోరారు. పార్లమెంటులో బీసీ బిల్లుకు ఆమోదం తెలిపి బీజేపీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని హితవు పలికారు 11 ఏళ్ళ పాలనలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు చేసిందేమీలేదని విమర్శించారు. ఎన్డీయే పాలనలో దేశం ఆర్థికంగా దివాళ తీసిందని, మోడీ అసమర్థ పాలనకు ఇదే నిదర్శనమన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు గుండు సున్నా ఇచ్చారని ఎద్దేవా చేశారు. నల్ల చట్టాల పేరుతో రైతులను ఢిల్లీ నడి ఒడ్డున కాల్చి చంపిన బీజేపీకి కాంగ్రెస్ పై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 1200 కోట్లు సన్నవడ్లకు బోనస్ చెల్లిస్తే పెద్దపల్లి నియోజక వర్గ రైతులకు రు.58.62 కోట్లు సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ చెల్లించమని తెలిపారు. యువ వికాసం ద్వారా అర్హులైన యువతకు ఉపాధి కోసం సబ్సిడిపై



రుణాలు అందజేస్తామని తెలిపారు. రాష్ట్రంలో పారదర్శకంగా పాలన చేస్తూ అభివృద్ధి, సంక్షేమం సాధిస్తుంటే బీఆర్ఎస్ నేత కేటీఆర్ కళ్ళు, చెవులు లేని గుడ్డి, చెవిటి వాడిలా ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు. రానున్న యాసంగిలో కూడా గింజ కటింగ్ లేకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తామని, సన్న వడ్లకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించేందుకు నిరంతరం కాల్వల వెంట తిరుగుతున్నామని పొలాలు ఎండకుండా సాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

లికార్యకర్తల కృషితో పార్టీకి మనుగడలి.

కార్యకర్తల కృషితోనే పార్టీకి మనుగడ ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి పునాది అని, యువ వికాసం పథకం ద్వారా అర్హులైన కార్యకర్తలకు సబ్సిడీ రుణాలు అందజేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని వివరించారు. సమావేశంలో మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, ప్రకాష్ రావు, తిరుపతి రెడ్డి, నాయకులు గోపగాని సారయ్య గౌడ్, మస్రత్, బూశనవేణ సురేష్ గౌడ్, సందనవేన రాజేందర్, బండారి సునీల్, ఆరె సంతోష్, కడార్ల శ్రీనివాస్, దొడ్డుపల్లి జగదీష్, జాని, బొడ్డుపల్లి శ్రీనివాస్, బూతగడ్డ సంపత్, సుధాకర్ రెడ్డి, నేత్తెట్ల కుమార్, గుజ్జుల కుమార్, ఆరగొండ రాజ్ కుమార్, రవీందర్, పరమేశ్వర్ దాసరి రాజేశం, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కలకోడిమ గ్రామంలో సీసీరోడ్డుకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ నాయకులు వడ్డే రామారావు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ తల్లాడ 20 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలంలోని కలకోడిమ గ్రామంలో సీసీ రోడ్డుకు కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు వడ్డే రామారావు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కృషితో సిసి రోడ్లు మంజూరైనట్లు వెల్లడించారు. ఈజీఎస్ నిధులు 30 లక్షలు మంజూరు కావడంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. నిధులను మంజూరు చేసిన ఎమ్మెల్యే రాగమయి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఆదూరి దాసు రావు, సెక్రెటరీ ప్రశాంత్, గ్రామ ప్రత్యేకాధికారి శ్రీనివాసరెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

# మాలతీకి నివాళులర్పించిన.. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దీవెల కృష్ణయ్య



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 20 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నల్లమోతు మాలతి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. గురువారం ఖమ్మంలో ఆమె దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దీవెల కృష్ణయ్య హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో తల్లాడ మండల నాయకులు రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, ఐనాల నరసింహారావు, ఆ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# నల్లమోతు మాలతికి నివాళులర్పించిన..తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 20 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నల్లమోతు మాలతి ఇటీవల కాలంలో అనారోగ్యం తో మృతి చెందారు. ఆమె దశదినకర్మ కార్యక్రమం గురువారం ఖమ్మం లోని మమత రోడ్డులో గల ఈ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపా సుధాకర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్ , దీవెల వెంకటేశ్వరరావు, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, భూక్య అంజయ్య, ఇసినేపల్లి వెంకటేశ్వర్లు, బుజ్జిబాబు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# సీపీఐ(ఎం) పోరాట ఫలితమే 'సీతారామ'

**ఈ ఎత్తిపోతల పథకంపై చిన్నచూపు...**
**బడ్జెట్లో అరకొర నిధుల కేటాయింపు..**
**తగిన నిధులు కేటాయించకపోతే ఉద్యమం...**
**బడ్జెట్లో విద్యా, వైద్యం, వ్యవసాయం అన్నీ నిర్లక్ష్యమే..**
**సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని, నున్నా**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 20 (అక్షరంన్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆర్థికమంత్రి మల్లు భట్టివిక్రమార్క రూ.3.04 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టినా వాటిలో ఎంత మొత్తం ఖర్చు చేస్తారనేది సందేహాస్పదంగా ఉందన్నారు. క్రితంసారి రూ.2.91 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టగా దానిలో ఖర్చు చేసింది రూ.2.38 లక్షల కోట్లు మాత్రమేనని తెలిపారు. ఈ రెండు మాసాలను కలిపి లెక్కలేస్తే రూ.2.66 లక్షల కోట్లకు చేరుకుంటామని ప్రభుత్వ అంచనాగా చెప్పారు. ఇంకా రూ.39వేల కోట్లు లోటు ఉంటుందన్నారు. ప్రస్తుత తరుణంలో ఆదాయం వచ్చే పరిస్థితులు కూడా తగ్గాయన్నారు. రియల్ఎస్టేట్ తగ్గటం, ఆర్థికసంక్షోభం, వృద్ధి రేటు తగ్గటం, పంటల రేట్లు పడిపోవడం తదితర కారణాలతో రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం తగ్గుతుందన్నారు. ఇవన్నీ పరిగణలోకి తీసుకొని బడ్జెట్ ప్రవేశపెట్టారా? లేదా? అనే స్పష్టత లేకున్నా...ఈ జిల్లా మంత్రి ఆర్థికశాఖ మంత్రిగా ఉండి కూడా బడ్జెట్లో తీరని అన్యాయం జరిగిందన్నారు. సీతారామ ప్రాజెక్టుకు రూ.643 కోట్లు కేటాయించటం అంటే...ముగ్గురు మంత్రులు ఏమి ఆలోచిస్తున్నట్లు అని ప్రశ్నించారు. ఇలా బడ్జెట్ కేటాయించి ఎన్నేళ్లపాటు ఈ ఎత్తిపోతల పథకాన్ని కడతారని నిలదీశారు.

%+% సీపీఐ(ఎం) పోరాటాలతోనే 'సీతారామ'

సీతారామ ప్రాజెక్టు దయాదాక్షిణ్యాలతో కాదు...పోరాటాలతో సాధించుకున్న ప్రాజెక్టు అని పోతినేని అన్నారు. 2002లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తమ్మినేని వీరభద్రం నాయకత్వంలో మహాప్రస్థానం పాదయాత్ర నిర్వహించామని, అప్పటి టీడీపీ ప్రభుత్వం వ్యంగ్యంగా వ్యాఖ్యానించిందన్నారు. ఆ తర్వాత 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి వద్ద సీపీఐ(ఎం) తరఫున గెలిచిన నలుగురు ఎమ్మెల్యేలు పట్టుబడితే దుమ్ముగూడెం పేరుతో 2005 డిసెంబర్ 31న శంకుస్థాపన చేశారన్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ ఎమ్మెల్యేల ప్రోద్బలంతో దుమ్ముగూడేన్ని రాజీవ్, ఇందిరాసాగర్ పేరుతో రెండు భాగాలు చేశారని గుర్తు చేశారు. బడ్జెట్లో తగిన కేటాయింపులు చేయకపోవడంతో ఖమ్మం నుంచి హైదరాబాద్ పాదయాత్ర మొదలు పెట్టామని, నకిరేకల్ వెళ్లేటప్పటికీ రూ.2వేల కోట్ల అంచనాతో కూడిన దానికి వెంటనే రూ.300 కోట్లు కేటాయిస్తున్నట్లు నాటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి కబురు చేయడంతో పాదయాత్ర నిలిపివేశామన్నారు. ఆ నాటి పాదయాత్రలో నాడు టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న నేటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం పాల్గన్నారని తెలిపారు. కానీ 2007 నుంచి 2012 దాకా తగిన నిధులు కేటాయించలేదన్నారు. 2012లో తన నాయకత్వంలో మళ్లీ పాదయాత్ర చేపట్టామన్నారు. ఈలోగా తెలంగాణ ప్రభుత్వం రావడంతో 2016 ఫిబ్రవరిలో రూ.7,900 కోట్ల అంచనాతో కేసీఆర్ సీతారామ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారని, 2018 నాటికి రూ.13వేల కోట్లకు అంచనా వ్యయం పెరిగిందన్నారు. 2023కు వచ్చేనాటికి రూ.18వేల కోట్లకు చేరిందన్నారు. ప్రస్తుతం సీతమ్మసాగర్, సీతారామ ప్రాజెక్టు రూ.19,800 కోట్లకు పెంచుకుంటూ వచ్చారన్నారు. గతేడాది మోటార్ల ద్వారా నీళ్లిచ్చి ప్రాజెక్టు ప్రారంభించినట్లు ప్రచారం చేసుకున్నారని తెలిపారు. ప్రస్తుతం రూ.443 కోట్లు ఎత్తిపోతలకు, రూ.53 కోట్లు డిస్ట్రిబ్యూటరీలకు కేటాయించారని తెలిపారు.

72 పేజీల బడ్జెట్లో నీటిపారుదలకు కేటాయించిన నాలుగు పేజీల్లో సీతారామ ప్రాజెక్టు ఊసే లేదన్నారు. ఆరు లక్షల ఎకరాల ఆయకట్టుతో డిజైన్ చేసిన ఈ ప్రాజెక్టు కింద మూడు లక్షలు నూతన ఆయకట్టు ఉందన్నారు. 3.50 లక్షల

పాత ఆయకట్టును స్థిరీకరిస్తామన్నారని తెలిపారు. నాగార్జునసాగర్, పాలేరు, వైరా, లంకాసాగర్ కింద ఉన్న భూములను స్థిరీకరిస్తామన్నారు. ఎండిపోయే భూములు భట్టి విక్రమార్క నియోజకవర్గంలోనే ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ సైతం సీతారామ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందన్నారు. ముగ్గురు మంత్రులుండి ఈ ప్రాజెక్టును ఇప్పుడు పూర్తి చేయకపోతే ఎప్పుడు చేస్తారని ప్రశ్నించారు. రూ.19వేల కోట్ల అంచనా వ్యయంలో కేవలం రూ.8వేలు కోట్లు ఖర్చు పెడితే ఇంకా రూ.11,800 కోట్లు ఎప్పుడు వెచ్చిస్తారన్నారు. ఇలా రూ.600, రూ.700 కోట్లు కేటాయిస్తూ పోతే ఎప్పటికి పూర్తి చేస్తారని ప్రశ్నించారు. ముగ్గురు కీలక మంత్రులుండి అంచనాలు రివైజ్డవుతూ పోతే ఎప్పటికీ ఈ ప్రాజెక్టు పూర్తవుతుందని ప్రశ్నించారు. రూ.3లక్షల కోట్లతో బడ్జెట్ పెట్టి రూ.600 కోట్లు సీతారామ ప్రాజెక్టుకు కేటాయించడమేంటని ప్రశ్నించారు. సీతారామ ప్రాజెక్టుకు తగిన నిధులు కేటాయించకపోతే ఉద్యమం చేపట్టక తప్పని చర్యలను ప్రభుత్వం తీసుకొస్తోందన్నారు. ఈ బడ్జెట్ చర్చల్లో వచ్చే అంశాలను పరిగణలోకి తీసుకుని తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా ప్రజల నిరసనను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

జి. వ్యవసాయదారులకు అన్యాయం
చేసేలా బడ్జెట్

వ్యవసాయదారులకు అన్యాయం చేసేలా బడ్జెట్ కేటాయింపులు ఉంటున్నాయని పోతినేని అన్నారు. కౌలు రైతులకు భరోసా లేదు..రుణమాఫీ ఇంకా పూర్తికాలేదన్నారు. ఇంకా 20 లక్షల మందికి రుణమాఫీ చేయాల్సి ఉందన్నారు. కుటుంబంలో ఒక్కరికి మాత్రమే మాఫీ ఇచ్చారన్నారు. రూ.2 లక్షల పైబడిన రైతులకు మాఫీ చేయాలన్నారు. నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్న ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 4.16 లక్షలకు పైగా ఇండ్లు కేటాయించాల్సి ఉండగా బడ్జెట్లో రూ.12,500కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. ఈ నిధులతో 2.50 లక్షల ఇండ్లు మాత్రమే పూర్తవుతాయన్నారు. యూనివర్శిటీల భూములు అమ్ముతామనటం సిగ్గుచేటన్నారు. విద్యా, వైద్యం అన్నీ ఈ బడ్జెట్లో నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. ఓవైపు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే వ్యవసాయానికి తగిన కేటాయింపులు లేవన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్,బండి రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



# ఉగాది నుంచి ఆడబిడ్డలకు సన్నబియ్యం...

## పెనుబల్లి మండలం పర్యటనలో మంత్రి పొంగులేటి..
## రామ చంద్రపురంలో ఇందిరమ్మ ఇళ్లకు శంఖుస్థాపన
## - కల్లూరులోనూ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..







**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి,20 (అక్షరంన్యూస్)**

పెనుబల్లి/కల్లూరు : ఉగాది నుంచి ఆడబిడ్డలకు ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పెనుబల్లి మండలంలో పర్యటించిన మంత్రి పొంగులేటి రామచంద్రపురంలో ఇందిరమ్మ ఇళ్లకు శంఖుస్థాపన చేశారు. అదేవిధంగా సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పలు ప్రైవేట్ కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ప్రజల దీవెనలతో అధికారంలోకి వచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం 15నెలలు పూర్తి చేసుకుందని తెలిపారు. ఈ వ్యవధిలో మహిళలకు ఉచిత బస్సు హామీ నెరవేర్చామని ఇందుకు గాను ఇప్పటి వరకు 5,450 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని పేర్కొన్నారు. రూ. 20,676కోట్ల రైతు రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. ఏడాదిలోనే 56వేల మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. రూ. 500కే గ్యాస్ అందించిన ఘనత తమదేనన్నారు. తాజాగా మూడు రోజుల క్రితం రాజీవ్ యువ వికాస్ అనే పేరుతో నూతన పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా ఒక్కో నియోజక వర్గంలో సుమారు 4000మందికి పైగా ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ నిరుద్యోగులకు ఉపాధి అవకాశం దొరుకుతుందని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 25లక్షల ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ. 7లక్షల కోట్లకు పైగా అప్పులకు ప్రతినెల రూ. 6500 కోట్ల రూపాయలను చెల్లిస్తున్నామని తెలిపారు. ఆ కారణంగానే కొన్ని హామీలను అమలు చేయడంలో జాప్యం జరుగుతుందని తెలిపారు. తల తాకట్టు పెట్టైనా ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రాబోయే నాలుగేళ్లలో ఇరవై లక్షల ఇళు పేదలకు ఇవ్వడం లక్ష్యమని తెలిపారు. తొలి విడతలో ఈ ఏడాది నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. రైతుబంధు ఇచ్చామని, సన్న వడ్లకు క్వింటాకు రూ. 500బోనస్ కూడా ఇచ్చామని తెలిపారు. ఇన్ని చేస్తున్నా ప్రతి పక్షాలు ఓర్వలేక తమ పై విమర్శలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు.





రామచంద్రపురంలో కొంతమంది రైతులు ఏళ్లుగా ప్రభుత్వ అటవీ భూమిని సాగుచేసుకుంటున్నారని వాటికి ప్రభుత్వం తరుపున చట్టబద్ధత కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం టేకులపల్లి గ్రామంలో అవిరామ్ సర్వీస్ స్టేషన్ ను ప్రారంభించారు. స్థానికంగా ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఓ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.అదేవిధంగా కల్లూరు మండలంలో పర్యటించిన మంత్రి పొంగులేటి ఎర్రబోయినపల్లి గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ లకు శంకుస్థాపన చేశారు. పెద్దకోరుకొండి గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ తో పాటు అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి ప్రసంగించారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్‌లను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 20 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు విద్య ఉద్యోగం రాజకీయాలలో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వటం. ఎస్సీలను ఒకటి రెండు మూడు విభాగాలుగా వర్గీకరించి రిజర్వేషన్ ప్రకటించటం గురించి మంత్రి తుమ్మల నాగేశ్వరావు క్యాంపు కార్యాలయంలో ఈరోజు సాయంత్రం నగర కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బాణాల

లక్ష్మణ్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూవ్వాళ్ళ దుర్గ ప్రసాద్ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక అభివృద్ధి సంక్షేమం రెండు కల్లుగా భావించి ఎన్నికలలో ఇచ్చిన అనేక హామీలను నెరవేర్చడం జరిగింది

ఆ హామీలు అన్నిటిని కూడా ప్రజల్లోకి చేరే విధంగా కార్యకర్తలు పాటుపడాలని అన్నారు.

దేశ చరిత్రలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ భారత దేశంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలకు విద్య ఉద్యోగం రాజకీయాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించి అసెంబ్లీలో బిల్లు ఆమోదింపచేయడం చారిత్రాత్మక అంశమని, అదే విధంగా ఎన్నో ఏండ్లు గా పెండింగ్లో ఉన్న ఎస్సీలను మూడు భాగాలుగా వర్గీకరించి రిజర్వేషన్ కల్పించిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానిది అని వీటిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలు నాయకులపై ఉందని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావ దిశ నిర్దేశం ప్రకారం ప్రతి గ్రామంలో మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నదని అన్నారు.మేయర్ పునుకోల్లు నీరజ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దశాబ్దాల చరిత్ర గల పార్టీ అని ప్రతి కార్యకర్త సైనికుని లాగ పనిచేసి పార్టీ నీ అధికారంలోకి తేవడం జరిగిందని అన్నారు.బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. అత్యంత పారదర్శక పరిపాలన అందిస్తున్న రాష్ట్రం ఏదైనా ఉందంటే అది తెలంగాణ రాష్ట్రం ఒక్కటే అని అన్నారు.కమర్తపు మురళీ మాట్లాడుతూ %అ% బీసీ ల పక్షపాతిగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ కి బీసీలు జీవితాంతం ఋణ పడి ఉండాలని అన్నారు. నగర కాంగ్రెస్ పార్ట్ బిసి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ మాట్లాడుతూ మా జాతీయ





నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం లో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ ను తూచా తప్పకుండా అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్య మంత్రి కి, ఉప ముఖ్య మంత్రి కి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి బీసీలు గా ధన్యవాదాలు తెలియచేస్తున్నమని, విద్య, ఉద్యోగ, రాజకీయాలలో 42% రిజర్వేషన్ కల్పించినందుకు ఊపిరి ఉన్నంత వరకు బీసీలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎరగర్ల హనుమంతరావు ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు జిల్లామహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య రైతు సంఘం నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రం బాలగంగాధర్ తిలక్, రఘునాధపాలెం మండల కాంగ్రెస్ నాయకులు దీప్లా నాయక్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు అన్ని అనుబంధ సంఘాల

అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# జిల్లా నూతన అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావును కలిసి తల్లాడ బిజెపి శ్రేణులు..



జిల్లా అధ్యక్షుడు కి ఘన సన్మానం..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 20 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నెల్లూరి కోటేశ్వరరావు ఈ సందర్భంగా తల్లాడ బిజెపి మండల అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో గురువారం బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు స్వగృహం నందు కలిసి పూల మొక్కను అందించి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇటీవల బీజేపీ అధిష్టానం ప్రవేశపెట్టిన నూతన జిల్లా అధ్యక్షుడు జాబితాలో ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా నెల్లూరు కోటేశ్వరరావు ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా ఇటీవలే తల్లాడ మండలం బిజెపి పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చల్లా నాగులను మాజీ తల్లాడ మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు తో కలిసి నాగులకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగాజిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ చల్లా నాగులు ఆధ్వర్యంలో పార్టీని మరింత బలోపేతం చేసి పార్టీ ఎదుగుదలకు కృషి చేయాలని పలు సలహాలు సూచనలు చేశారు. అనంతరం మండల అధ్యక్షుడు నాగులు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన నెల్లూరు కోటేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మండలంలో పార్టీ ఎదుగుదలకు కార్యకర్తలకు నాయకులకు తమ వంతు సహాయ సహకారాలు అందించి పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లటానికి తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు సంగీతం సాయిచంద్, జిల్లా నాయకులు రాయల రమేష్, కిషన్ మోర్చా అధ్యక్షుడు చౌడ నాగేశ్వరరావు, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు వేము అశోక్, ఓబీసీ మోర్చా నాయకులు చల్లా నరసింహారావు, యువ మోర్చా నాయకులు కటిక నరసింహారావు, ఉదయ్, అభి, మండల నాయకులు గుండాల గురునాథం, రామకృష్ణ, నియోజకవర్గ నాయకులు గొల్లమందల నరేష్, శ్రీనివాస్, జిల్లా నాయకులు బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ..ఎంపీడీవోకి వినతి..



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 20 (అక్షరంన్యూస్)**

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరష్కరించాలని కోరుతూగురువారం తల్లాడ ఎంపీడీవో కి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నో సంవత్సరాల నుండి గ్రామ పంచాయతీలలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్క కార్మికుడికి ప్రతి నెల జీతం అందే విధంగా చూడాలని, ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా ప్రత్యేక బడ్జెట్ కేటాయించి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, పెండింగ్ జీతాలు ఇప్పించాలని, పంచాయతీ కార్మికుడు చనిపోతే, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఎవరికైనా లైసెన్స్ లేకపోతే వారికి ట్రాక్టర్ డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించాలని, ఈఎస్ఐ, పి. యఫ్ సౌకర్యం కల్పించాలని, వినతిపత్రం ఎంపీడీవో కు అందజేశారు, మా సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలోతల్లాడ మండల గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు. ఇమ్మడి రామకృష్ణ, ఉపాధ్యక్షుడు, బొగ్గుల కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి, లాజరు, వెంకటేశ్వర్లు, కృష్ణ, దాసు, రవి, నారాయణ, వీరాంజనేయులు, మురళి, ప్రభాకర్, బుజ్జి, ఆరోను, రాంబాబు, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ బిసి బడుగు, బలహీన వర్గాలను మోస వర్గాలను మోసం చేసేలా ఈ బడ్జెట్ ఉంది..

### బీఆర్ఎస్ పార్టీ వైరానియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 20 (అక్షరంన్యూస్)**



నమ్మి ఓటు వేసినందుకు రాష్ట్ర ప్రజలను వంచించింది ఈ కాంగ్రెస్ పార్టీ - బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు ఈ బడ్జెట్ తో దళిత బంధు రాంరాం ..బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు ఈ బడ్జెట్ తో కాంగ్రెస్ పార్టీ అసలు రంగు బయటపడింది - బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎస్సీ ఎస్టీ బిసి బడుగు, బలహీన వర్గాలను మోసం చేసేలా ఈ బడ్జెట్ ఉందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు ఆరు గ్యారెంటీల ఊసే లేదని లకావత్ గిరిబాబు మండిపడ్డాడు ఈరోజు బడ్జెట్ పై ఓ ప్రకటన విడుదల చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవాళ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది.ఎస్సీ ఎస్టీ బిసి బడుగు, బలహీన వర్గాలను మోసం చేసేలా ఈ బడ్జెట్ ఉందని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఇచ్చిన దళిత బంధు కు బదులుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న అంబేద్కర్ అభయ హస్తం పథకం కింద 12 లక్షలు ఇస్తామన్నారు.. కానీ ఎలాంటి ఊసే లేదు..అంటే దళిత బంధు కు రాం రాం చెప్పేసినట్లేనా అని ప్రశ్నించారు..!కాంగ్రెస్ పార్టీ అంటేనే దళితులను నమ్మించి వెన్నుపోటు పొడిచే పార్టీ అని మండిపడ్డారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై ప్రస్తావనే లేదు..!నమ్మి ఓట్లేసిన పాపానికి 4 కోట్ల మందిని మోసం చేసిన బడ్జెట్ ఇది. గత పదేండ్ల ప్రగతి కి గండి పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం.రేవంత్ రెడ్డి చేతకాని పాలనాకు నిలువుటద్దం ఈ బడ్జెట్. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న తులం బంగారం, మహాలక్ష్మి, పెన్షన్ల లకు దిక్కు లేదు.అంతే కాకుండా ఈ ప్రభుత్వం యాదవ సోదరులకు గొర్రెలు ఇస్తామని నమ్మబలికి వారి ప్రస్తావనే లేదు. ఆ పథకం ఊసే లేదు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గురుకులాల్లో 80 మందికి పైచిలుకు పిల్లలు చనిపోతే ఆపలేని వీళ్ళు.. కొత్త స్కూల్స్ ను నిర్మిస్తాం అనడం విడ్డూరంగా ఉందన్నారు..

## జిల్లాలో పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం...

### దోపిడీ దారులపై పకడ్బందీ చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేస్తూ ..
### ఖమ్మం జిల్లా సివిల్ సప్లై అధికారికి భీమ్ వారియర్స్ అధ్వర్యంలో వినతి....
### భీమ్ వారియర్స్ ఉదయ్ స్వేరో



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 20 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : ఖమ్మం జిల్లాలో వైరా తల్లాడ కొనిజర్ల మండలాలు పరిధిలో96 రేషన్ షాపులు ఉన్నాయి ఈ రేషన్ షాపులు వైరా ఎం ఎల్ ఎస్ పరిధిలో ఉన్నాయి...ఈ మండలాలలో గల రేషన్ షాపులకి ఈనెల రేషన్ బియ్యం చాలా ఆలస్యంగా వచ్చినప్పటికీ ఆ బియ్యం పేద వర్గాలకి చెందకపోగా మరి అక్రమంగా తరలించడం జరుగుతుందని పెద్ద ఎత్తున ఆరోపణలు పెద్ద ఎత్తున వస్తున్న నేపథ్యంలో..

వీటిపై విచారణ చేసి ఆ అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అదేవిధంగా ఈ అక్రమాలలో సంబంధిత అధికారులు మరియు రేషన్ డీలర్లు ఉంటే వారిపై కూడా చర్యలు తీసుకోవాలని ఈరోజు ఖమ్మం జిల్లా సివిల్ సప్లై అధికారి చందన్ కుమార్ కి బీమారియస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో భీమ్ వారియర్స్ నాయకుల ఉదయ్ స్వేరో,వెంటేష్ స్వేరో, నాగరాజ్ స్వేరొ,యకొబ్ స్వేరొ తదితరులు పాల్గొన్నారు..

## పీఎం -గతిశక్తి కింద తెలంగాణలో నిర్మించిన ఎక్స్‌ప్రెస్ వే ల వివరాలేంటి..?

### లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 20 (అక్షరంన్యూస్)** ప్రధానమంత్రి - గతిశక్తి పథకం కింద దేశంలో, ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో ఎక్స్ ప్రెస్ వే జాతీయ రహదారుల నిర్మాణ పురోగతి వివరాలు తెలపాల్సిందిగా, అలాగే ప్రాజెక్టుల వేగిరానికి చేపడుతున్న చర్యల గురించి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి గురువారం లోక్ సభలో ప్రశ్నించారు. దీనికి కేంద్ర రోడ్లు, జాతీయ రహదారుల శాఖల మంత్రి నితిన్ గడ్కరీ లిఖితపూర్వక సమాధానమిచ్చారు. జాతీయ ఎక్స్‌ప్రెస్ వే లతో సహా జాతీయ రహదారు (ఎన్ హెచ్)ల అభివృద్ధి, నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తోందని అన్నారు. యాక్సెస్-నియంత్రిత హై స్పీడ్ కారిడార్లు (హెచ్ ఎస్ సీ ) సహా అన్ని జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టులు పీఎం- గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ ( ఎన్ఎంపీ ) సూత్రాలకు అనుగుణంగా ప్రణాళిక చేయబడ్డాయన్నారు.

సుమారు 2,474 కి.మీ పొడవులో జాతీయ హెచ్ఎస్‌సిలు / ఎక్స్‌ప్రెస్ వే లు అమలు చేయబడ్డాయని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో 779 కి.మీ పొడవులో నాలుగు నేషనల్ హెచ్ఎస్‌సీ ఎక్స్‌ప్రెస్ వే లు ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్ - విశాఖపట్నం, షోలాపూర్ - కర్నూల్ - చెన్నై, ఇండోర్- హైదరాబాద్ మరియు నాగ్‌పూర్- విజయవాడ కారిడార్లకు సంబంధించి 415 కి.మీ పొడవు నిర్మించబడినట్లు వివరించారు. తెలంగాణ రాష్ట్రంతో సహా దేశంలోని ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు పీఏఎం గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ పోర్టల్‌లో ప్రాజెక్ట్ నివేదిక, ప్రణాళిక పొందుపరుస్తున్నామని, ల్యాండ్ అక్విజిషన్, పర్యావరణ అనుమతులను పాటిస్తూ, అవసరమైన చోట రైల్వే సరళీకృత విధానం అమలు చేస్తూ..కాంట్రాక్టర్ సకాలంలో పూర్తిచేసేలా ప్రోత్సహిస్తున్నామన్నారు.

ఆత్మనిర్భర్ భారత్ ద్వారా నిబంధనలు సడలిస్తూ.. ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తి అయ్యేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు.

## కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క.




**ములుగు అసెంబ్లీమహబూబాబాద్ జిల్లా**

స్థానిక కొత్తగూడ మండల కేంద్రం తహసిల్దార్ ( ఎంపీడీవో ) కార్యాలయం వద్ద కొత్తగూడ 81 లబ్ధిదారులకు ... గంగారం 27 లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ అనసూయ సీతక్క..కొత్తగూడ ఎస్సీ 2,ఎస్టి 65, బిసి 10, ఈ బీసీ 4, మొత్తం రూపాయలు 81,09,396గంగారం ఎస్టి 27మొత్తం రూపాయలు 27,03,132 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రెవెన్యూ డివిజన్ ఆర్డీవో కృష్ణవేణి, కొత్తగూడ - గంగారం తహసిల్దార్ ఏ రమాదేవి కొత్తగూడ ఆర్ ఐ పరమేష్ జూనియర్ అసిస్టెంట్ దుర్గం రవీందర్ చెన్నూరి సురేష్ సాంబయ్య రెవెన్యూ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మురికి కాలువ నిర్మించండి

### ఎంపీడీఓకు వినతిపత్రం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 20 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం పన్నూరు గ్రామపంచాయతీ పరిధిలోని శివరాం నగర్ లో మురికి కాలువ నిర్మాణం లేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని గ్రామస్తులు గురువారం ఎంపీడీఓ బద్రి శైలజరాణికి వినతిపత్రం అందించారు. శ్రీరామ్ సాగర్ కాలువ నీరు, గ్రామంలోని ఇళ్ళ నుంచి వచ్చే మురికినీరు మురికి కాలువలో చేరి ప్రవహిస్తుండడంతో దుర్వాసన వెదజల్లుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మట్టి కాలువ కావడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని కాలువను నిర్మించాలని వారు కొరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మైలరం శ్రీనివాస్, ఆవుల గురుమూర్తి, మామిడాల సందీప్, సాగర్, పొన్నం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ్ నగర్ నుంచి మాంసం దుకాణాలు తరలించాలి...

### షాపుల వద్ద మేకలు వధించిన వారికి జరిమానా


**జ్యోతి నగర్ ఎన్టి పిసి మార్చ్ 20 పెద్ద పల్లి జిల్లా అక్షరం న్యూస్**






మాంసం వ్యాపారులు తమ అమ్మకం దుకాణాల వద్ద మేకలు , గొర్రెలువధిస్తే జరిమానా విధించడంతో పాటు చట్ట ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుందని రామగుండం నగర పాలక సంస్థ అధికారులు హెచ్చరించారు. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు గురువారం రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి నేతృత్వంలో పారిశుద్ధ్య విభాగం అధికారులు తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా అమ్మక%శీ% దుకాణాల వద్ద మేకలు వధిస్తున్న ముగ్గురు వ్యాపారులకు ఒకొక్కరికీ వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధించారు. కుళ్లిన మాంసం వ్యర్థాలు విచ్చలవిడిగా ముందున్న రోడ్లపై , సమీపంలోని కాలువలలో పడవేయడం వలన పరిసరాల్లో దుర్గంధం వ్యాపిస్తుందని ఫిర్యాదులు వస్తున్నందున మాంసం దుకాణాలను కళ్యాణ్ నగర్ ప్రాంతం నుండి తరలించాలని సూచించారు. నిషేధిత ప్లాస్టిక్ సంచులను ఉపయోగించకూడదని ఆదేశించారు. సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , సూపర్వైజర్ దయానంద్, సంపత్ తదితరులు ఈ తనిఖీలు నిర్వహించారు. 2. ఆస్తిపన్ను చెల్లించని వ్యాపార సంస్థలను రామగుండం నగర పాలక సంస్థ అధికారులు గురువారం సీజ్ చేశారు. లక్ష్మీ నగర్ ప్రాంత%శీ%లో ఏళ్ల తరబడి ఆస్తి పన్ను బకాయలు చెల్లించకుండా పలు దఫాలుగా నోటీసులు జారీ చేసినా స్పందించని నాలుగు వ్యాపార సంస్థలను పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు రెవెన్యూ విభాగం అధికారులు సీజ్ చేశారు. డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , ఆర్ ఓ ఆంజనేయులు , ఆర్ ఐ శంకర్ రావు , ఖాజా వార్డు అధికారులు సంకీర్తన , శ్రీనివాస్ , సాయి పాల్గొన్నారు.

## కడారి సుప్రియను సన్మానించిన రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క.



**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ మార్చి (20)**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లో నీ కోనాపూర్ కు చెందిన కడారి రజిత - కీర్తిశేషులు వెంకటరెడ్డి వారి కుమార్తె కడారి సుప్రియ ఇటీవల సివిల్ కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయి నేడు గూడూరు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న క్రమంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి కొత్తగూడ లో పర్యటనలో భాగంగా విధులు నిర్వహిస్తున్న క్రమంలో కడారి సుప్రియను ప్రత్యేకంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సుప్రియ మాట్లాడుతూ మా యొక్క నియోజక వర్గం ములుగు శాసన సభ్యురాలుగా శ్రీమతి దనసరి అనసూయ సీతక్క.. ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు ముఖ్యంగా కరోనా సమయంలో వారు పడిన కష్టాన్ని కల్లారా చూసాం మాకు ఎమ్మెల్యేగా ఉన్నందుకు నేడు మంత్రిగా ఉన్నందుకు మేము గర్వపడతాము మా సీతక్క ను స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి పోలీస్ శాఖలో ఉద్యోగం పొందాను నేడు వారి ముందు డ్యూటీ చేయడం నాకు చాలా సంతోషంగా గర్వంగా ఉందని తెలిపారు

# పెద్దపల్లి పట్టణ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం

### సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన విజయరమణారావు



**పెద్దపల్లి టౌన్ మార్చి 20 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 15 వ వార్డు చందపల్లిలో టియుఎఫ్ఐడిసి ప్యాకేజి నెంబర్ - 7 ద్వారా 35,60,000 రూపాయల నిధులతో నూతనంగా నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్డును మున్సిపల్ అధికారులతో మరియు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఈసందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులను అభివృద్ధి చెయ్యడం జరుగుతుంది అని ఇప్పుడు ప్రారంభోత్సవం చేసుకున్నటువంటి రోడ్డు గత వర్షాకాలంలో 15వ వార్డు ప్రజలు స్కూల్ పిల్లలు హాస్పిటల్ వెళ్లే వారు నడవాలంటే నడవలేని పరిస్థితి ఉండేది అని గురువారం టియుఎఫ్ఐడిసి నిధుల ద్వార 500 మీటర్ల సిసి రోడ్డును ప్రారంభించుకోవడం జరిగిందని అలాగే చందపల్లి నుండి తుర్కలమందికుంట వరకు ఇటీవలే బిటి రోడ్ పూర్తి చేసుకోవడం జరిగింది అని దానికి లింక్ అయి ఉన్నటువంటి 500 మీటర్ల సీసీ రోడ్ అయిన బిటి రోడ్ అయిన సంబంధిత అధికారులతో మాట్లాడి పూర్తి చేయడం జరుగుతుందని చందపల్లిలో దరిదాపు మంచినీటి సరఫరా 90 శాతం పూర్తి చేయడం జరిగింది అని ఇంకా 10 శాతం సరఫరా ఏమైనా ఇబ్బంది ఉన్నట్లయితే పూర్తిగా మరమ్మతులు చేసి వేసవి కాలంలో మంచినీటి సరఫరా ఇబ్బంది లేకుండా చూస్తామని అన్నారు పెద్దపల్లి పట్టణంలో దాదాపుగా 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఇప్పటివరకు 10 కోట్ల రూపాయలతో మురికి కాలువలు సీసీ రోడ్లు పనులు పూర్తి చేసుకోవడం జరిగిందని ఇంకా 20 కోట్ల రూపాయల పనులు పురోగతి లో ఉన్నాయని అవి కాకుండా 15 కోట్ల రూపాయల పనులను అంచనా వేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా పెండింగ్ ఉన్నటువంటి పనులను అన్ని వార్డుల్లో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప తాజా మాజీ కౌన్సిలర్ నేతెట్ల స్వరూప కొమురయ్య వెంకటేష్ శ్రీనివాస్ నూగిల్ల మల్లయ్య సంపత్ శ్రీను శంకరయ్య మరియు ఏఈ సతీష్ టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్, మాజీ కౌన్సిలర్లు,వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలను కొత్తగూడ, గంగారం ప్రాంతాలకు సాగు,తాగునీరు అందించాలి.

### కొత్తగూడ మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ తో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మార్చి 20 (అక్షరం న్యూస్)**

ఉమ్మడి మండలాల్లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో గౌరవ మంత్రివర్యులు సీతక్క గారికి విజ్ఞాపన పత్రం సమర్పించడం జరిగింది. ఈరోజు కొత్తగూడ మండల కేంద్రానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ శ్రీమతి శ్రీ " సీతక్క గారికి గోదావరి జలాలను కొత్తగూడ,గంగారం ప్రాంత ప్రజలకు సాగు, తాగునీరు అందించి కొత్తగూడ మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ గౌరవ తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, మంత్రివర్యులు సీతక్క గారికి విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడ గంగారం మండల ప్రజలకు ఎక్కువ శాతం వర్షాధారమైన పంటలే తప్ప మరే అవకాశం లేకుండా పోతుంది అందుకు గోదావరి జలాలను గొలుసుకట్టు చెరువుల ద్వారా తాగు,సాగునీరు అందిస్తే రెండు పంటలు వ్యవసాయం చేసుకునే అవకాశం ఉంటుందని తద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని వారు అన్నారు. అదేవిధంగా వేసవికాలంలో పంటలు, ఇండ్లు, అడవులు అగ్నికి ఆహుతి అవుతూ అనేక నష్టాలని ఇప్పటికే చవిచూసిన ఘటనలు ఉన్నాయి, ఆ క్రమంలో నర్సంపేట నుండి గాని మహబూబాబాద్ నుండి గాని ఫైర్ ఇంజన్ వచ్చేసరికి పాక్షికంగా ధ్వంసం అయినటువంటి పరిస్థితి ఉంది కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకొని గౌరవ మంత్రివర్యులు వెంటనే కొత్తగూడ మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ మరియు ఏజెన్సీ ప్రాంత విద్యార్థుల అభివృద్ధికై ప్రభుత్వ డిగ్రీ కళాశాలను వెంటనే ఏర్పాటు చేయాలని వారు అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు యాదగిరి యుగంధర్, దేవులపల్లి మంగన్న మద్దెల వెంకటేష్, విజయ, పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్రంలో 5 లక్షల మంది యువతకు స్వయం ఉపాధి..

### రాజీవ్ యువ వికాస్ పథకంపై సంబరాలు

### మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సొన్నాయిటెంకం శివరామకృష్ణ



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, మార్చి 20 అక్షరం న్యూస్:**

తెలంగాణ రాష్ట్రంలోని ఐదు లక్షల మంది యువతకు స్వయం ఉపాధి అవకాశం కలిపిస్తున్నారని కాల్వ శ్రీరాంపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సొన్నాయి టెంకం శివరామకృష్ణ అన్నారు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రవేశ పెట్టడాన్ని హర్షిస్తూ గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు అనంతరం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సొన్నాయి టెంకం శివరామకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నిరుద్యోగ యువత కోసం రాజీవ్ వికాస్ పథకం కింద ఉపాధి కల్పించడానికి ముఖ్యమంత్రి ప్రారంభించడం హర్షనీయమన్నారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యువతి, యువకులకు, నిరుద్యోగుల కొరకు చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఈపథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ పథకం ప్రారంభించారని రాష్ట్రంలో 5 లక్షల మందికి 6 వేల కోట్ల రాయితీ రుణాలు మంజూరు చేయనున్నారని అన్నారు ఒక్కో లబ్దిదారునికి 4లక్షల వరకు రుణం మంజూరు అవుతుందని 60 నుంచి 80 శాతం వరకు రాయితితో ఈ రుణాలు మంజూరు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువకులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం ఒక పక్క ఉద్యోగాలు కల్పిస్తూ, రాజీవ్ యువ వికాసం పేరుతో 6000, కోట్లతో తెలంగాణ రాష్ట్రంలోని ఐదు లక్షల మంది యువతకు స్వయం ఉపాధి అవకాశం కల్పిస్తున్నారు. గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో పథకాలను పర్సెంటేజ్ ల కోసమే రూపకల్పన చేసిందన్నారు రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్లను నిర్వీర్యం చేసిందన్నారు నిరుద్యోగ భవిష్యత్తును అంధకారం చేసిందని అన్నారు నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఈ పథకం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి, జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, స్థానిక శాసన సభ్యులు చింతకుంట విజయ రమణారావు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజన వెణ సదయ్య కు యూత్ కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సొన్నాయిటెంకం శివరామకృష్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకుడు మేడి అశోక్ గౌడ్,మండల యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రానవేన క్రాంతి, తాండ్ర గోవర్ధన్, కొంతం మధు, ఎనగంటి నవీన్, బందెల శ్రీనివాస్, కానిగంటి సాయికుమార్, గుర్రం ప్రశాంత్, రేండ్ల నాగేష్, నోముల కిరణ్, ప్రేమ్ సాగర్, దారంగుల నరేందర్, కోరే రాజు, ఆమిడాల స్వామి, బండి శ్రీధర్, తాండ్ర మల్లయ్య, మోటం రాజశేఖర్, దెబ్బెట రమేష్ ఎండి అజారుద్దీన్, రాజ్ కుమార్, కన్నయ్య, నల్ల కొండిల్ల రాజకుమార్ పాల్గొన్నారు

# ఎల్ ఆర్ ఎస్ ను సద్వినియోగం చేసుకోండి

## అక్రమ ప్లాట్లను క్రమబద్ధీకరించుకోండి ... 25% రాయితీ పొందండి
## మార్చి 31 వరకు అవకాశం
## జిల్లాలో మున్సిపాలిటీ పరిధిలో 6 కోట్ల ఎల్ఆర్ఎస్ వసూలు
## జిల్లాలోని మున్సిపాలిటీలలో రూ.16.34 కోట్ల ఆస్తి పన్ను వసూలు
## స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ వెల్లడి

**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 20 అక్షరం న్యూస్**

అక్రమ లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి రాష్ట్ర ప్రభుత్వం లేఅవుట్ రెగ్యులరేషన్ స్కీం (ఎన్ ఆర్ ఎస్) ద్వారా 25% రాయితీ కల్పిస్తూ ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం సువర్ణ అవకాశం కల్పించినట్టు స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ తెలిపారు. గత 2020 సంవత్సరంలో ఎల్ఆర్ఎస్ కోసం వెయ్యి రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకున్న వారు ఈ నెల 31వ తేదీ లోగా పూర్తి డబ్బులు చెల్లించి తమ ప్లాట్లను క్రమబద్ధీకరించుకుని 25% రాయితీ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.జిల్లా కలెక్టరేట్లోని తన చాంబర్లో గురువారం ఎల్ ఆర్ ఎస్, ఆస్తి పన్నుల పై అక్షరం ప్రతినిధితో ఆమె ప్రత్యేకంగా ముచ్చటించారు.

పెద్దపల్లి జిల్లాలో రామగుండం కార్పొరేషన్ తో పాటు పెద్దపల్లి మంథని సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గత 2020 సంవత్సరంలో 19784 మంది వెయ్యి రూపాయలు చెల్లించి ఎల్లారెస్ కోసం దరఖాస్తు చేసుకున్నారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఇందులో ఇప్పటివరకు 12,584 మందికి ఎల్ఆర్ఎస్ చెల్లించాలని సమాచారం అందించామని, ఇందులో 1086 మంది 6 కోట్ల రూపాయలు చెల్లించి తమ ప్లాట్లను క్రమబద్ధీకరించుకున్నారని వివరించారు.

జిల్లాలో మున్సిపల్ పరిధిలో రూ.16.34 కోట్ల ఆస్తి పన్ను వసూలు పెద్దపల్లి జిల్లా పరిధిలోని రామగుండం కార్పొరేషన్ తో పాటు పెద్దపల్లి మంథని సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో ఈ ఆర్థిక సంవత్సరంలో 16.34 కోట్ల రూపాయల ఆస్తి పన్ను వసూలు చేసినట్టు అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ తెలిపారు. జిల్లాలోని మున్సిపల్ పరిధిలో 63.09% ఆస్తి పన్నులు వసూలు కాగా, 9.56 కోట్ల రూపాయలు ఆస్తి పన్ను బకాయిలు ఉన్నాయని ఆమె వివరించారు.

జిల్లా పరిధిలోని రామగుండం కార్పొరేషన్ పరిధిలో 15. 89 కోట్ల రూపాయలు ఆస్తి పన్ను బకాయి ఉండగా, ఇప్పటివరకు 9.60 కోట్ల రూపాయలు, పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో ఐదు పాయింట్ 45 కోట్లు ఆస్తి పన్ను బకాయి ఉండగా, 3.94 కోట్ల రూపాయలు, సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో 2.82 కోట్లు పన్ను బకాయి ఉండగా, 1.59 కోట్ల రూపాయలు, మంథని మున్సిపల్ పరిధిలో 1.74 కోట్లు బకాయిలు ఉండగా, 1.21 కోట్లు ఆస్తి పన్నులు వసూలు చేసినట్టు తెలిపారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో అత్యధికంగా 72.



29% పన్నులు వసూలు చేసి ముందంజలో ఉందని, ఇందుకు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తో పాటు సిబ్బందిని ఆమె అభినందించారు.

# పేద ప్రజలకుసంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 20:**

అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్టేషన్ఘ న్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో గురువారం 32 మందికి కళ్యాణలక్ష్మి, అలాగే 40 మందికి సీఎం సహాయ నిధి నుండి రూ.16.74 లక్షల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి లబ్ధిదార లకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కడియం శ్రీహరి మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి దరఖాస్తులను వెంటనే పరిశీలించి త్వరితగతిన ప్రభుత్వ ఆర్థిక సహాయం అందేటట్లు చూడాలని అధికారులకు సూచించారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి అస్కారం లేకుండా పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లతో పాటు అదనంగా మరో 1500 ఇళ్లు కేటాసుస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, తహసీల్దార్ మోహ్సిన్ ముఖ్తబ, ఎంపిడివో శ్రీనివాసులు, ఎంపివో వెంకటేశ్వర్లు, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు

# 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' 'విధానాన్ని ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలి





**బీజేపీ యువ మోర్చా జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి**

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-20(అక్షరం న్యూస్)**

కేంద్ర ప్రభుత్వం ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని అమలు చేసేందుకు బిల్లు రూపొందించిందని ఆ బిల్లు వల్ల దేశ ప్రగతికి కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు భాజపా కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని భారతీయ జనతా యువమోర్చా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రావుల రాజిరెడ్డి అన్నారు. గురువారం ముస్తాబాద్ మండల మెరుగు అంజాగౌడ్ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక బీజేపీ శ్రేణుల తో ఏర్పటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు వేర్వేరుగా జరుగడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ఆర్థికంగా కూడా దేశ ప్రగతి కుంటుపడుతుందన్నారు భారతీయ జనతా పార్టీ 1984లో ఈ ప్రతిపాదన పెట్టిందని, అంతకుముందు 1962లో ఒకేసారి ఎన్నికలు జరిగేవని ఎమర్జెన్సీ తర్వాత రాష్ట్రాలలో వివిధ దశలలో ఎన్నికల నిర్వహించారనితెలిపారు. దీనివల్ల దేశానికి ప్రజలకు నష్టం జరుగుతున్నందున ఒకేసారి ఎన్నికలు జరగాలని భారతీయ జనతా పార్టీ ఆలోచనని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు మెరుగు అంజా గౌడ్ ఒకే దేశం ఒకే ఎన్నిక జిల్లా కన్వీనర్ మల్లారం సంతోష్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శిలు బాద నరేష్, సౌళ్ల క్రాంతి ఒకే దేశం ఒకే ఎన్నిక మండల కన్వీనర్ చిట్టినేని శ్రీనివాసరావు కో కన్వీనర్ మహేందర్, ఓబిసి మూర్చా మండల అధ్యక్షులు చిగురు వెంకన్న మహిళా మోర్చా అధ్యక్షురాలు మహేశ్వరి పద్మ గూడ బాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి సురేష్ భగత్ అజయ్ శ్రావణ్ కార్తీక్ కోలా కృష్ణ కళ్యాణ్ వరి వెంకటేష్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రత్నాపూర్ బ్యాంకును తరలిస్తే అడ్డుకుంటాం...

## -బేగంపేట బ్యాంకు మా గ్రామంలో ఎందుకు...! - పల్లె ప్రతిమా పివి రావు

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 20 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం రత్నాపూర్ లోని యూనియన్(ఆంధ్రా బ్యాంకు) బ్యాంకును తరలిస్తే అడ్డుకుంటామని తాజా మాజీ సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు లు అన్నారు. ఈ మేరకు అన్ని పార్టీల నాయకుల, గ్రామస్థులతో సంతకాల సేకరించి, గురువారం కరీంనగర్ లోని యూనియన్ బ్యాంక్ రీజినల్ కార్యాలయంలో డీజీఎం కు వినతి పత్రాన్ని అందించారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో సుమారు గత 40 సంవత్సరాల క్రితం ఆంధ్రాబ్యాంక్ ను గ్రామంలో ఏర్పాటు చేసారు. సింగరేణి ఉద్యోగుల కోసం మరియు స్థానిక నాలుగు గ్రామాల కోసం ఈ బ్యాంకును అప్పట్లో ఏర్పాటు చేసారు. ఈ బ్యాంకు తదనంతరం రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని సెంటినరికాలనీలోని సింగరేణి సి-2 క్వార్టర్లలోకి తరలించి 30 సంవత్సరాలు దాటింది. గత 10 సంవత్సరాల క్రితం ఈ బ్యాంకును వేరే గ్రామ పంచాయితీకి తరలించడానికి ప్రతిపాదనలు తయారు కాగా అప్పట్లో గ్రామస్థులు అడ్డుకోవడం జరిగింది. ప్రస్థుతం మా గ్రామంలో బేగంపేట యూనియన్ బ్యాంక్ బ్రాంచ్, మా రత్నాపూర్ గ్రామ యూనియన్ బ్యాంకులు ఉన్నాయి. ఇప్పటికే రత్నాపూర్ బ్యాంకులో ఎటిఎం మిషన్ ను తోలగించారు. త్వరలో ఈ బ్యాంకును వేరే గ్రామ పంచాయితీకి తరళించడానికి టెండర్లు పిలిచినట్లు తెలిసింది. మా రత్నాపూర్ గ్రామంలో ఉన్న బ్యాంకును వేరే గ్రామ పంచాయితీకి తరళించి, బేగంపేట గ్రామంలో ఉండాల్సిన యూనియన్ బ్యాంకును మా గ్రామంలో ఉంచడం ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారింది. మా రత్నాపూర్ బ్యాంకును తరళిస్తే గ్రామస్థులం అడ్డుకుంటామని ఆమె తెలిపారు. సెంటినరికాలనీలో ఎస్.బి.ఐ బ్యాంకును పూర్తిగా మరమ్మత్తులు చేసి సింగరేణి యాజమాన్యం అప్పగించింది. ఇక్కడ రత్నాపూర్ ఆంధ్రాబ్యాంకు సింగరేణి పరిధిలో ఉన్న యాజమాన్యం పట్టించుకోవడం లేదనీ తెలిసింది. అవసరమైతే మీ అధికారులు సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి ఇక్కడే మరమ్మత్తులు చేయించి బ్యాంకును తరళించవద్దనీ ఆమె కోరారు. మా గ్రామంలో మా బ్యాంకును ఉంచి, బేగంపేట బ్రాంచ్ బ్యాంకును ఆ గ్రామానికి తరళించాలి. అందరికి అనువుగా ఉన్న రత్నాపూర్ బ్యాంకును తరళిస్తే ఆందోనలు చేపడుతామని ఆమె అన్నారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కొండు.అంజన్న, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు బాద్రాపు ప్రశాంత్ రావు, మండల బిజెపి



అధ్యక్షులు కొండు లక్ష్మణ్, కొవ్వూరి సురేష్, సందెవేన కుమార్,పానగంటి వీరేశం,బాద్రాపు కృష్ణ మూర్తి,కెక్కర్ల. సమ్మయ్య, సారయ్య,మండలి శంకర్, పానగంటి.ప్రశాంత్, జక్కుల శ్రీనివాస్, బెజ్జల రాజయ్య, కాపర్తి వెంకటేష్, కొండు వేణు,మెడగొండ రవి,ఒర్రె సురేష్,వేముల రాజు,కట్ట సంతోష్, భోగే సతీష్,చింతమ్ కిరణ్,బీమిని రమేష్,ఇండ్ల అవినాష్ తదితరులు సంతకాలు చేశారు.

# ఎండాకాలంలోపు పిల్లర్స్ పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే విజయ రమణారావు



**ఓదెల/ పెద్దపల్లి మార్చి 20(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని రూప్ నారాయణపేట నుండి విలాసాగర్ వరకు మానేరుపై వంతెన నిర్మించడం కోసం రిక్కీ సంస్థ అధికారులు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి డి ఆర్ అండ్ బి జె తో కలిసి సర్వే నిర్వహిస్తున్నారు సర్వే కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి వచ్చిన ఎమ్మెల్యే విజయ రమణారావు ఈ సందర్భంగా సంబంధిత అధికారులు సర్వే మ్యాపును చూపెడుతూ సర్వే పనుల గురించి పూర్తిగా వివరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ఎండాకాలం లోపు పిల్లర్స్ పూర్తి చేయాలి అని ఈ మానేరు పై బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు అన్ని పనులు జరుగుతున్నాయని అందుకోసమే ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని ఇప్పటికే కొంత ఆలస్యం అయిందని ఈ ఆలస్యం ఎమ్మెల్సీ ఎలక్షన్ ఉన్నందున కొంచెం ఆలస్యం జరిగిందని అధికారులు సర్వే నిర్వహించడం సంతోషంగా ఉందని ఎందుకంటే త్వరగా సర్వే పూర్తి చేస్తే ఎండ కాలంలోనే మానేరు నదిపై పిల్లర్లు నిర్మాణం చేసేందుకు సులువుగా ఉంటదని అందుకోసం సర్వే పూర్తి అయిన వెంటనే టెండర్ ప్రక్రియ మొదలుపెట్టి పనులు వెనువెంటనే జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు మానేరు వాగు పై వంతెన నిర్మిస్తే ఓదెల మండలం ప్రజలకు జమ్మికుంట, వరంగల్ పోవాలంటే సుమారు 10 కిలోమీటర్ల దూరం తగ్గుతుందన్నారు..ఓదెల మండలం రూపు నారాయణపేట గ్రామంలో రూపు నారాయణపేట , విలాసాగర్ మధ్య మానేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసిన అనంతరం భూ సర్వే త్వరగా చేసి బ్రిడ్జి పనులు ప్రారంభించేలా అధికారులు త్వరగా సర్వే పనులు పూర్తిచేయాలని ఆదేశించారు

భూ సర్వే పూర్తయిన త్వరలోనే బ్రిడ్జి పనులకు టెండర్ పిలిసి శంకుస్థాపన చేసుకుందామని అన్నారు..కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు సర్వేర్లు మరియు సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి. పదాల రాజు అంకం రమేష్ బొంగోని శ్రీనివాస్ గ్రామస్తులు పాల్గొన్నారు

# వన్ నేషన్.. వన్ ఎలక్షన్ బహుళ ప్రయోజనాలు



**జనగామజిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) మార్చి 20:**

జమిలి ఎన్నికలు అంటే వన్ నేషన్.. వన్ ఎలక్షన్..దేశ వ్యాప్తంగా లోకసభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం వల్ల ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము అన్నారు. మండల కేంద్రంలో గురువారం వన్ నేషన్. వన్ ఎలక్షన్ పై బీజేపీ వర్క్ షాప్ నిర్వహించింది. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ జమిలి ఎన్నికలతో ఎన్నికల నిర్వహణపై ఖర్చు తగ్గుతుందని, పాలనలోస్థిరత్వం ఉంటుందని, తరచూ ఎన్నికల కోడ్ అమలులోకి రావడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలిగే సమస్యను అధిగమించవచ్చునని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్, కావటి ముత్యాలు, మంద వెంకటేషం యాదవ్, రంజిత్, కల్పగూరి ప్రభాకర్, దుర్గాప్రసాద్, ఉపేందర్, అఖిల్, రవి, సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

# వన్ నేషన్.. వన్ ఎలక్షన్ బహుళ ప్రయోజనాలు



**జనగామజిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) మార్చి 20:**

జమిలి ఎన్నికలు అంటే వన్ నేషన్.. వన్ ఎలక్షన్..దేశ వ్యాప్తంగా లోకసభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం వల్ల ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము అన్నారు. మండల కేంద్రంలో గురువారం వన్ నేషన్. వన్ ఎలక్షన్ పై బీజేపీ వర్క్ షాప్ నిర్వహించింది. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ జమిలి ఎన్నికలతో ఎన్నికల నిర్వహణపై ఖర్చు తగ్గుతుందని, పాలనలోస్థిరత్వం ఉంటుందని, తరచూ ఎన్నికల కోడ్ అమలులోకి రావడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలిగే సమస్యను అధిగమించవచ్చునని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్, కావటి ముత్యాలు, మంద వెంకటేషం యాదవ్, రంజిత్, కల్పగూరి ప్రభాకర్, దుర్గాప్రసాద్, ఉపేందర్, అఖిల్, రవి, సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత



**మద్నూర్ /మార్చ్ 20 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి పరీక్షలు రాయడానికి వెళ్తున్న విద్యార్థులకు గ్రామ యువకులు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేయడం జరిగింది. గురువారం రోజున పాఠశాల విధుర్థులకు 10 వ తరగతి పరీక్షలు దైర్యంగా, భయం లేకుండా ప్రశాంతమైన వాతావరణం లో పరీక్షలు ఉజ్వల భవిష్యత్తు ఏర్పార్చుకోవాలని కోరారు. పరీక్షల ముందు భయం విడి నిర్భయంగా ఆత్మ విశ్వసం తో పరీక్షలు రాయాలని కోరారు. ఉపాధ్యాయులు చెప్పినటువంటి పాఠ్య పుస్తక భాగాలల నుండి ప్రశ్నలు రావడం జరుగుతుంది. అందుకే భయం విడి అన్ని ప్రశ్నలకు జవాబులు రాసి మంచి మార్కులు అత్యధిక గ్రేడ్లు సాధించి తమ తల్లిదండ్రులు, గ్రామ పేరు, ఉపాధ్యాయుల యొక్క పేరు ప్రాక్యతాను సాధించాలని ముప్పటి వార్ శ్రీకాంత్ ఆదేశాలు అనుసరంగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రశాంత్, సాయి బాబా కామట్ వార్, ప్రశాంత్, అంకుష్ , ఆకాష్, చింటూ, ఉపాధ్యాయ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణాను అరికట్టాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్)మార్చి 20:**
మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం, సైబర్ ఆధారిత అక్రమ రవాణాను అరికట్టడంలో మహిళా సంఘాల సభ్యులు ముఖ్య భూమిక పోషించాల్సిన అవసరం ఉందని ఐకెపి ఏపిఎం సారయ్య అన్నారు. మండల కేంద్రంలోని నవభారతి మండల సమాఖ్య కార్యాలయంలో మానవ అక్రమ రవాణా తదితర అంశాలపై మహిళా సంఘాల సభ్యులకు గురువారం ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. సైబర్ ఆధారిత అక్రమ రవాణా పట్ల వివోఏలు వ్యవహరించాల్సిన తీరుపై శిక్షణ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీసీలు సంపత్, ఎల్లస్వామి, రీనావతి, భాగ్యలక్ష్మి, సరోజన, ఉమాదేవి, లక్ష్మి, లలిత, హైమ, వివోఏలు రాజమౌళి, కుమార్, సోమయ్య, పద్మ, పుష్ప, వసంత, పావని తదితరులు పాల్గొన్నారు

# ఎన్టిపిసి పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో

## ముఖ్యమంత్రికి పాలాభిషేకం




**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
తెలంగాణ అసెంబ్లీలో బీసీలకు 42% శాతం రిజర్వేషన్ కల్పిస్తూ మరియు ఎస్సీ వర్గీకరణను ఏకగ్రీవంగా అమలు చేసినతెలంగాణ ముఖ్యమంత్రి వర్యులురేవంత్ రెడ్డి బిల్లు ఆమోదం పెట్టినదామోదర రాజనర్సింహ కిదీనికి సహకరించిన మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి కి ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు కిబీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులుపొన్నం ప్రభాకర్కి ముఖ్యంగా మన రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి కృతజ్ఞతా భావంతో గురువారం ఎఫ్సీఐ కి క్రాస్ రోడ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారుఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో కూడా రేవంత్ రెడ్డి కి మంత్రివర్యులు శ్రీధర్ బాబుకిమక్కా సింగ్ రాజ్ ఠాకూర్ కిదామోదర రాజనర్సింహ పొన్నం ప్రభాకర్కి వారి చిత్రపటాలకు క్షీరాభిషేకంచేశారు.బీసీ సెల్ ఎన్టిపిసి అధ్యక్షులు కంది ఆంజనేయులు అధ్యక్షతన జరిగినఈ కార్యక్రమంలో ఎన్ టి పి సి పట్టణ అధ్యక్షులు ఆసిఫ్ పాష బీసీ జిల్లా కార్యదర్శి మామిడాల రాజేశం సారథ్యంలో ఈ యొక్క కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ముచ్చకుర్తి రమేష్ లంబ కిషన్ రెడ్డి నరసింహారెడ్డి ధూమ్ పద్మ సాయి మాధవి సరిత కతీజ సునీత మాధవి శంకరమ్మ మెరుగు తిరుపతి, పెగడపల్లి రమేష్ సదానందం భరత్ గౌడ్ మెరుగు అభిషేక్ కుక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.

# డబ్బును వృధా చేసుకోకుండా నాణ్యమైన విద్య కొరకు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

## –రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య

కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మార్చి 20 అక్షరం న్యూస్:
ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో పాటు ఉచిత నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి, ఉచిత విద్యా సౌకర్యాలను వినియోగించుకోవాలని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య కోరారు. కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (పిల్లల స్వయం అభ్యసన కేంద్రం) లో గురువారం భోజన విరామ సమయంలో ఒకటో తరగతి విద్యార్థి రిషి కీర్తన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం ఈర్ల సమ్మయ్య పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి రిషి కీర్తన్ కు స్వీట్లు తినిపించి, నిండు నూరేళ్లు వర్ధిల్లాలని దీవించి ఆశీర్వదించారు. పాఠశాల పిల్లలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలకు కృత్యాధార, కాన్సెప్ట్ బేస్డ్ విద్యను అందిస్తున్నామన్నారు. క్షేత్ర పరిశీలనలు, ప్రయోగాలు చేయిస్తూ వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు కష్టపడి సంపాదించిన డబ్బును వృధా చేసుకోకుండా తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉచిత విద్యా సౌకర్యాలను పొందాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం ఈర్ల సమ్మయ్య, టీచర్లు అమృత సురేష్ కుమార్, కొనుకటి శ్రీవాణి, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.



# నేటి నుంచి 'పది' పరీక్షలు





**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-20(అక్షరం న్యూస్)**
పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి.ముస్తాబాద్ మండల కేంద్రం లో మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. మండలం లో రెండు సెంటర్ లలో పరీక్షలు నిర్వహించనున్నామని మండల వ్యాప్తంగా 534మంది విద్యార్థులు పరీక్షలు రాయనునట్లు తెలిపారు. దీనిలో బాలురు 302,బాలికలు 232హాజరు అవుతారని, తెలిపారు. పరీక్షల నిర్వహన లో భాగంగా ఇద్దరు సీ ఎస్ లు ఇద్దరు డి ఓ లు, 29మంది ఇన్విజిలెటర్ లాగా విధులు నిర్వహించనున్నారని తెలిపారు. పదోతరగతి పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయని తెలిపారు

పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. పరీక్షలు జరిగే సమయంలో ఆ చుట్టుపక్కల జిరాక్స్ సెంటర్లు మూసేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులకు ఉదయం 9.35 గంటల వరకు అనుమతి ఉంటుందనీ, ఐదు నిమిషాలు గ్రేస్ పీరియెడ్ ఉంటుం దని వివరించారు. ట్రాఫిక్, ఇతర సమస్యలను దృష్టిలో ఉంచుకుని ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకో వాలని సూచించారు. ఒకరోజు లేదా రెండు రోజుల ముందు పరీక్షా కేంద్రాలను చూసుకోవాలని విద్యార్థు లను కోరారు పరీక్షా కేంద్రాల్లోకి విద్యా ర్థులు, సిబ్బంది మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకురావడాన్ని నిషేధించామని పేర్కొన్నారు. పరీక్ష విధుల్లో ఉండే వారికి ఫొటో గుర్తింపు కార్డులను ఇచ్చామనీ, ఇతరులు రాకుండా ఉండేందుకు దోహదప డుతుందని వివరించారు. విద్యార్థులు హాల్‌టికెట్, ప్యాడ్, పెన్, పెన్సిల్, స్కేల్, షార్ప్‌నర్, ఎరేసర్, జియో మెట్రిక్ పరికరాలను అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థులు ఓఎంఆర్ పత్రాలను సరిచూసుకోవాలని సూచించారు.. విద్యార్థుల కు సరిపడా ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం, మంచి నీటి సదుపాయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణం లో విద్యార్థులు పరీక్షలు రాయలని సూచించారు

# రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరిని కలిసిన మొదటి తరం మాదిగ ఉద్యమకారులు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)మార్చి 20:**
రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మొదటి తరం మాదిగ ఉద్యమకారులు గురువారం హైదరాబాద్ లో కలిసి ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసన సభలో అమోదింప చేసినందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ వారితో గత ఉద్యమ జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ వాటిపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ జాతి అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ కట్టుబడి ఉందని, త్వరలోనే మొదటి తరం మాదిగ ఉద్యమకారులతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. లక్ష్మణ్ను కలిసిన వారిలో మురళి, మేకల నరేందర్, గంగారపు రాజు, డాక్టర్ మల్లికార్జున్, మహేందర్ తదితరులు ఉన్నారు

# మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కందుల సంధ్యారాణి..



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ జన్మదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో గురువారం రామగుండం బీజేపీ ఇంచార్జ్ లికందుల సంధ్యారాణి-పొచంలి మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, ఈటెల రాజేందర్ బీజేపీ బలోపేతానికి, తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని కొనియాడారు.

# జిల్లా కాంగ్రెస్ ఉపాద్యక్షుడు జగదీష్ చందర్ రెడ్డికి పితృ వియోగం

## నివాళులర్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కూడా చైర్మన్ ఇనుగాల





**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 20:**
రఘునాథపల్లి మండలంలోని ఇబ్రహీంపూర్ మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, జిల్లా కాంగ్రెస్ ఉపాద్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి తండ్రి లింగాల నరసింహా రెడ్డి(90) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. నరసింహా రెడ్డి 1968 నుండి 1984 వరకు ఇబ్రహీంపూర్ సర్పంచ్గా 16 సంవత్సరాల పాటు పని చేశారు. 1985లో ఇబ్రహీంపూర్ సర్పంచ్ పదవిని ఎస్టీలకు రిజర్వు చేయడంతో 1985 నుండి 1990 వరకు ఉప సర్పం చ్గా పని చేశారు. నరసింహా రెడ్డి మృతితో ఇబ్రహీంపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. నరసింహా రెడ్డికి ఇద్దరు కుమారులు సతీష్ చందర్ రెడ్డి, జగదీష్ చందర్ రెడ్డి ఉన్నారు. నరసింహా రెడ్డి మృత దేహానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేరాజయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి, బోనాసి క్రాంతి కుమార్, లింగాజి, మహమ్మద్ అబ్బా స్ మియా, షబ్బీర్ తదితరులు పూలమాలు వేసి నివాళులు అర్పించారు

# రాష్ట్ర బడ్జెట్లో బీసీలను మరోసారి అన్యాయం చేసిన ప్రభుత్వం



## జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి.

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-20(అక్షరం న్యూస్)**
కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందిఅని జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శీలం స్వామి అన్నారు.. రూ.3,04,965 కోట్ల బడ్జెట్లో 56 శాతం ఉన్న బీసీలకు 3.6 శాతం బడ్జెట్ (రూ.11,405 కోట్లు) కేటాయింపు విడ్డురంగా ఉంది అన్నారు, ఇదెక్కడి సామాజిక న్యాయం అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని,ప్రశ్నించారు.ఎన్నికలకు ముందు బీసీలకు ఇచ్చిన హామీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ మాటల గారడి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేతల్లో చూపించడం లేదని ఏద్దేవా చేశారు, రాష్ట్రంలో దాదాపు 56 శాతం ఉన్న బీసీలకు బడ్జెట్లో మొండిచేయి చూపించి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు మరోసారి అన్యాయం చేస్తుందని, ఎన్నికలకు ముందు సంవత్సరానికి బీసీలకు రు 20వేల కోట్లు కేటాయిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ చేతల్లోకి వచ్చేసరికి విస్మరిస్తుందని అన్నారు. మొదటిసారి బడ్జెట్ లో బీసీలకు 3 శాతం కేటాయిచి, అందులో 2 శాతం నిధులను మాత్రమే ఖర్చు చేసిందని ఇప్పుడు రెండోసారి బడ్జెట్ లో రు. 11,405 కోట్లు కేటాయించి బీసీ వర్గాలను మరోసారి మోసం చేస్తుందని అన్నారు. బీసీ బిల్లును కేంద్రానికి పంపామని గొప్పలు చెప్పే సీఎం రేవంత్ రెడ్డి తమ చేతుల్లో ఉన్న బడ్జెట్ లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం ఎందుకు ప్రకటించడం లేదని, ఇది బీసీలకు చేస్తున్న మోసం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేస్తున్న అన్యాయాన్ని బీసీ మేధావులు, విద్యావంతులు, బీసీ ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజులలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీసీ ఉద్యమం మొదలవుతుందని అన్నారు.



# పనీర్ గోల్కొండ





ప్యాన్‌లో పనీర్ క్యూబ్స్ వేసి అందులోకి పచ్చిమిర్చి పేస్ట్, అల్లం-వెల్లుల్లి పేస్ట్, నిమ్మరసం, గరం మసాలా పౌడర్, కొత్తిమీర, పెరుగు, ఉప్పు కలిపి మారినేట్ చేసుకోవాలి.
పనీర్ గోల్కొండ
కావాలసిన పదార్థాలు: పనీర్- 500 గ్రాములు(2 ఇంచ్ క్యూబ్స్‌గా కట్ చేసుకోవాలి), పచ్చిమిర్చి పేస్ట్- 1 టీస్పూన్(సుమారు ఆరేడు పచ్చిమిర్చి తీసుకుంటే సరి), అల్లం, వెల్లుల్లి పేస్ట్- 1 టీస్పూన్, నిమ్మరసం- 1 టీస్పూన్, గరం మసాలా పౌడర్- 1 టీస్పూన్, పెరుగు- అరకప్పు, తాజా కొత్తిమీర ఆకులు- అరకప్పు, ఉప్పు- రుచికి తగినంత, క్రీమ్- గార్నిషకోసం, వెన్న- గార్నిషింగ్‌కి సరిపడ
తయారీ విధానం: ప్యాన్‌లో పనీర్ క్యూబ్స్ వేసి అందులోకి పచ్చిమిర్చి పేస్ట్, అల్లం-వెల్లుల్లి పేస్ట్, నిమ్మరసం, గరం మసాలా పౌడర్, కొత్తిమీర, పెరుగు, ఉప్పు కలిపి మారినేట్ చేసుకోవాలి. మిశ్రమం అంతా పట్టేంత వరకూ ఉంచి వీటిని స్కీవర్స్‌కి గుచ్చాలి. వీటిని మట్టి ఓవెన్ మీద కుక్ చేయాలి. ఆ తర్వాత పన్నీర్ ముక్కలను వెన్న తర్వాత క్రీమ్‌తో బ్రష్ చేయాలి. చపాతిలోకి తినొచ్చు. లేదా స్నాక్‌లా పనీర్ ముక్కలను లాగించేయచ్చు.

# సుప్పులు - చక్కిలాలు



శ్రీకాకుళం ప్రాంతంలో చక్కిలాల్ని సుప్పులు అంటారని బూదరాజు రాధాకృష్ణ రాశారు. బహుశా చుట్టులు అనే అర్థంలో ఈ సుప్పులు ఏర్పడి ఉండొచ్చు.చక్కిలాలు, జంతికలు జంటకవుల్లాంటివి."తనకుగల్గు పెక్కు తప్పులు నుండగా/ ఓగు నేర మెంచు నొరులగాంచి /చక్కిలంబు గాంచి జంతిక నగినట్లు" అని వేమన పద్యం ప్రసిద్ధమే! చక్కిలానికి వంపులున్నాయని జంతిక నవ్విందిట. ఒక ప్రాంతం మాండలికాన్ని ఇంకో ప్రాంతం వారు హేళన చేయటం లాంటిదే ఇది. తమ మాండలికాల్ని రచయితలు సందర్భానుసారం ప్రయోగిస్తుంటే, ఇతర ప్రాంతీయులకూ అవి తెలుస్తాయి. తద్వారా భాషా గౌరవం పెరుగుతుంది.%"చక్కిల మనఁగను శష్కులి విలసిల్లు" - చక్కిలం అంటే, పిండి మెలిపెట్టి చేసే భక్ష్య విశేషం అని, దీన్ని సంస్కృతంలో శష్కులి అంటారని, సారెసత్తులు, జంతికలు, మణుగుబూలు ఒకటే నని అచ్చతెలుగు కోశం పేర్కొంది. ఈ శష్కులినే 'చక్కిలాల గిద్ద'లనే యంత్రంలో పెట్టి వత్తితే అవి జంతికలు. 'యంత్రిక' ప్రాకృత భాషలో 'జంతి ఆ' తెలుగు లో జంతిక అయ్యిందన్నారు పండితులు.

శ్రీనాథుడు హరవిలాసంలో "...కుడుములు లడ్డువంబులు చక్కిలాలు మోరుండలు ఖండంబు చలిమిడీ మండపప్పు" అంటూ చక్కిలాల్ని ప్రస్తావించాడు. గుండ్రంగా చేత్తో మెలితిప్పి చుడతారు కాబట్టి చక్రాలు - చక్కిలాలు సక్కిలాలు సకినాలుగా ఇవి తెలుగునాట ప్రసిద్ధి పొందాయి. సకినాల తయారీకి తెలంగాణాలో ప్రత్యేకత ఉంది. బియ్యప్పిండి, నువ్వులు, వాము, ఉప్పు కలిపి ముద్దగా చేస్తారు. కొద్దిగా పిండిని చేతుల్లోకి తీసుకొని నేర్పుగా గుండ్రంగా చుడతారు. "అరిశలు గాజాగాయలు చంద్రకాంతలూ - జంతిక చుట్టులు - జవుటులప్పాలూ - జిల్లెడగాయలూ - వల్లంకి మడుపులూ - కల కండ బూరెలూ - కజ్జముండ్రాళ్లూ" అంటూ 1910లో శ్రీ త్యాడ పూషవాడ్వీరవ భూవల్లభ కవి 'వెంకటేశ్వర పద ప్రార్థన' గ్రంథంలో స్వామికి పెట్టే నైవేద్యాలు అనేకం ప్రస్తావిం చాడు. ఇందులో జంతిక చుట్టులతో పాటు 'వల్లంకి మడుపు'ల్ని ప్రస్తావించాడు. చేత్తో వంకీలుగా చుట్టి తయారు చేసే సకినాలే ఇవి కావచ్చు. సకినాలు చుట్టే కళలో నేర్పరులకు తెలంగాణా సమాజంలో గౌరవం ఉంది.జంతికలు వత్తే గిద్దల్ని కారాచాచ, కారాల చిట్టి, కారాసు, పూసగొట్టం, మడుగు బూల గిద్దె, మునుగుబుల్లు చిట్లు, మురుకు అచ్చు, లంక శేగుల పీట, వాంపొళ్లు, సేవుపీట, సొండిగల అచ్చు, సొలిగ ఇలా పిలుస్తారు. ఈ పేర్లను బట్టి చక్కిలాలను కారంచుట్లు, కారప్పూస, మడుగుబూలు, మునుగుబూలు, లంకశేగులు, వాంపొళ్లు, సొండిగలు, సేవెలు, సోలిగలు ఇలా పిలుస్తారని అర్థం అవుతోంది. ఈ తెలుగు పేర్లన్నీ అదృశ్యం అయ్యాయంటే, ఆ మేరకు భాష మరణించిందని అర్థం.చక్కిలాలు లేదా జంతికల ముక్కల్ని కారాలు, కారాసులు, మురుకులు అంటారు. తెలుగులో 'మురు' అంటే తునక. ఈ మురుకులకు బెల్లం పాకం పట్టిస్తే మనో హరాలు అనీ, ముద్దగా చేస్తే పూసమిఠాయి అనీ, లడ్డూ కడితే పూసలడ్డూ అనీ పిలుస్తారు.

"మెఱసి యట్టుగ మీఁది చక్కిలాలు వెఱఁజి కైకొనె వీఁడె కదె / కఱమి కఱమి మనలు గంపల నురుగులు యెఱిఁగి దొంగెలెయాతఁడె కదవె" అనీ, "చక్కిలాలు నురుగులు జలజల రాలగాను / వుక్కుమీరి కొట్టి గృష్ణుడుట్లెల్లాను" అనీ అన్నమయ్య చక్కిలాల్ని ప్రస్తావించాడు. అన్నమయ్య కుమారుడు పెదతిరుమలయ్య "సతుల పెద్ద కొప్పులు చక్కిలాల గంప"లన్నాడు. చక్కిలాలు, సకినాలు, సుప్పులు మూడు ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తూ, మన హస్తకళా నైపుణ్యానికి చిహ్నంగా ఉంటే, జంతికలు యాంత్రిక కళానైపుణ్యానికి చిహ్నంగా మొత్తం తెలుగు జాతికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి.





# నెయ్యిలో వేయించి తింటే రోగాలు మాయం..

నెయ్యిలో వేయించిన మెంతికూరను పాలలో కలిపి తీసుకుంటే పోషకాహారం పెరుగుతుంది. దీన్ని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు నయమవుతాయి. అవెంటో తెలుసుకుందాం..పాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ప్రతి ఒక్కరూ రోజుకు ఒక గ్లాసు పాలు తాగితే ఆరోగ్యంగా ఉంటారు. పాలను ఎక్కువగా ఉదయం తీసుకుంటారు. అల్పాహారంతో పాటు పాలు తాగడం వల్ల రోజంతా మీ శరీరానికి శక్తి లభిస్తుంది. అయితే, ఈ పాలలో నెయ్యిలో వేయించిన మెంతికూర కలిపి తీసుకుంటే పోషకాహారం మరింత పెరుగుతుంది. దీన్ని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు నయమవుతాయి.మెంతికూరను నెయ్యిలో వేయించి పాలతో కలిపి తీసుకుంటే మలబద్ధకం తొలగిపోతుంది. అంతేకాకుండా ఇది వాపును తగ్గించడంతోపాటు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మెంతికూరను నెయ్యి, పాలలో వేయించి ఖాళీ కడుపుతో తింటే బరువు తగ్గుతారు. ఉదయాన్నే వీటిని తీసుకోవడం వల్ల గంటల తరబడి పొట్ట నిండుగా ఉంటుంది కాబట్టి రోజంతా మీ ఆకలిని అదుపులో ఉంచుతుంది.మెంతికూరలో కరిగే ఫైబర్ ఉంటుంది. ఇది బ్లడ్ షుగర్ ని నియంత్రిస్తుంది. ఈ కాంబినేషన్ డయాబెటిక్ పేషెంట్లకు చాలా మేలు చేస్తుంది. మెంతికూర వల్ల చర్మం దృఢంగా ఉండి జుట్టు పెరుగుదలకు తోడ్పడుతుంది. పాలు, మెంతికూరల కలయిక చర్మానికి పోషణనిచ్చి పొడిబారకుండా చేస్తుంది.మెంతులు కూడా యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. నెయ్యిలో వేయించిన పెసరపప్పును పాలతో కలిపి తీసుకుంటే కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. మెంతులు ప్రోటీన్, ఫైబర్, విటమిన్ %దీ%6 వంటి పోషకాలను కలిగి ఉంటాయి. ఇవి తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఈ మిశ్రమాన్ని తాగడం వల్ల చర్మం, జుట్టుకు అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయి.

# వంకాయ కొత్తిమీర కారం కూర

వంకాయలు లేతవి- ఎనిమిది, కొత్తిమీర- ఓ కట్ట, పచ్చిమిర్చి- 8, పసుపు- చిటికెడు, నూనె, ఉప్పు- తగినంత.
వంకాయ కొత్తిమీర కారం కూర కావలసిన పదార్థాలు: వంకాయలు లేతవి- ఎనిమిది, కొత్తిమీర- ఓ కట్ట, పచ్చిమిర్చి- 8, పసుపు- చిటికెడు, నూనె, ఉప్పు- తగినంత.
**తయారుచేసే విధానం:** వంకాయల్ని గుత్తులుగా కట్ చేసి ఉప్పు వేసిన నీళ్లలో వెయ్యాలి. కొత్తిమీర, ఉప్పు, పచ్చిమిర్చి కలిపి మెత్తగా నూరుకోవాలి. వంకాయగుత్తుల్లో ఈ కొత్తిమీర కారం నిండుగా కూరి పక్కన పెట్టుకోవాలి. ఓ పాన్‌లో నూనెవేసి కాగాక ఒక్కో వంకాయని వేసి సన్నని సెగమీద మగ్గనివ్వాలి. ఈ కూర చల్లారితే చాలా రుచిగా ఉంటుంది.

# గుడ్లు ఆరోగ్యమే కాదు.. రుచికరం కూడా.. గుడ్లతో యూనిక్ రెసిపీస్..



కొందరు గుడ్లను తినేందుకు ఇష్టపడరు. కేలరీలకు భయపడుతుంటారు. ఒక గుడ్డులో 78 కేలరీలు.. అంటే సుమారు 6 గ్రాముల ప్రోటీన్ ఉంటాయి. ఇది కండర బలంగా తయారు కావడానకి ఉపయోగపడుతుంటాయి.తక్కువ సమయంలో తయారు చేయగల కొన్ని సూపర్ ఈజీ గుడ్డు వంటకాలు ఎలా చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం..క్లాసిక్ గిలకొట్టిన గుడ్లు: క్లాసిక్ గిలకొట్టిన గుడ్డు చేయడానికి, మీకు 1 పెద్ద గుడ్డు, 1/2 గుడ్డు తెలుపు, 1 స్పూన్ అదనపు పచ్చి ఆలివ్ నూనె, 4 వెల్లుల్లి లవంగాలు, 2 పచ్చి మిరపకాయలు, ఉప్పు, మిరియాలు అవసరం. పాన్ వేడి చేసి, నూనె వేసి, అందులో కొన్ని వెల్లుల్లి , పచ్చి మిరపకాయలు వేసి.. గుడ్డు పగలగొట్టి, గుడ్డులోని తెల్లసొనతోపాటు ఉప్పు, మిరియాలు జోడించండి. దీన్ని బాగా ఉడికించి ఆనందించండి. ఈ వంటకం 170 కేలరీలను కలిగి ఉంటుంది.గిలకొట్టిన గుడ్లు: ఈ గుడ్డు వంటకాన్ని సులభంగా తయారు చేయవచ్చు, కేవలం ఒక ఉడికించిన గుడ్డు తీసుకోండి. ఒక గిన్నెలో పచ్చసొనను వేరు చేసి, తరిగిన క్యాప్సికమ్, పచ్చిమిర్చి, ఉల్లిపాయ, వెల్లుల్లి పొడి, ఉప్పు, రెడ్ క్యాప్సికమ్ జోడించండి. క్రీమీ టచ్ ఇవ్వడానికి, 1 టేబుల్ స్పూన్ తక్కువ ఫ్యాట్ ఫ్రెష్ క్రీమ్ జోడించండి, బాగా కొట్టండి. గుడ్డులోని తెల్లసొనను పూరించండి, పచ్చి కొత్తిమీర , రెడ్ క్యాప్సికమ్ వేసి ఆస్వాదించండి.టమోటా గుడ్లు: ఈ శీఘ్ర వంటకం చేయడానికి, ఒక పాన్ తీసుకొని దానిపై తక్కువ కొవ్వు ఉన్న వెన్నని పూయండి, తరిగిన టమోటాలు వేసి, ఫ్లిప్ చేసి 2 నిమిషాలు అధిక మంట మీద ఉడికించాలి. టమోటాలు ఉడికిన తర్వాత, కొట్టిన గుడ్డును టమోటాలు , కూరగాయలపై పోయాలి, ఉప్పు, మిరియాలు చల్లుకోండి. ఒక మూతతో కప్పి, ఒక నిమిషం ఉడికించి, మీకు ఇష్టమైన పానీయంతో ఆస్వాదించండి. మీరు దానిని కొన్ని పనీర్ ముక్కలతో కూడా టాప్ చేయవచ్చు. ఎగ్ వైట్స్ చాట్: 3 గుడ్డు తెల్లసొన, 1/2 కప్పు ఉడికించిన చిక్‌పీస్, కొన్ని ఉల్లిపాయలు, కొన్ని టమోటాలు, 1 టేబుల్ స్పూన్ తడిసిన పెరుగు.. 1 టేబుల్ స్పూన్ గ్రీన్ చట్నీతో ఒక సాధారణ దేశీ చాట్ సిద్ధం చేయండి. గుడ్డులోని తెల్లసొన, కూరగాయలు, చిక్‌పీస్‌ని వేసుకోండి. పెరుగు, గ్రీన్ చట్నీ జోడించండి. కొత్తిమీర తరుగుతో అలంకరించి సర్వ్ చేసి ఆనందించండి.

# హైదరాబాదీ చికెన్ గ్రేవీ



కావలసిన పదార్థాలు: చికెన్ - 1.25 కేజీలు, నిమ్మరసం - ఒక టేబుల్ స్పూను, ఉప్పు - రుచికి, కారం - 1.5 టేబుల్ స్పూన్లు, పసుపు - ఒక టీ స్పూను, అల్లం వెల్లుల్లి పేస్టు - 2 టేబుల్ స్పూన్లు, పెరుగు - ఒక కప్పు, నూనె - పావు కప్పు, సాజీరా - అరటీ స్పూను, యాలకులు - 4, లవంగాలు - 5, దాల్చిన చెక్క - రెండంగుళాలు, నూనెలో వేగించిన ఉల్లితరుగు - అరకప్పు, మిరియాల పొడి - ఒక టీ స్పూను, కొత్తిమీర - గుప్పెడు, పచ్చిమిర్చి -

హైదరాబాదీ చికెన్ గ్రేవీ
కావలసిన పదార్థాలు: చికెన్ - 1.25 కేజీలు, నిమ్మరసం - ఒక టేబుల్ స్పూను, ఉప్పు - రుచికి, కారం - 1.5 టేబుల్ స్పూన్లు, పసుపు - ఒక టీ స్పూను, అల్లం వెల్లుల్లి పేస్టు - 2 టేబుల్ స్పూన్లు, పెరుగు - ఒక కప్పు, నూనె - పావు కప్పు, సాజీరా - అరటీ స్పూను, యాలకులు - 4, లవంగాలు - 5, దాల్చిన చెక్క - రెండంగుళాలు, నూనెలో వేగించిన ఉల్లితరుగు - అరకప్పు, మిరియాల పొడి - ఒక టీ స్పూను, కొత్తిమీర - గుప్పెడు, పచ్చిమిర్చి -

తయారుచేసే విధానం: శుభ్రం చేసిన చికెన్‌లో నిమ్మరసం, ఉప్పు, కారం, పసుపు, అల్లం వెల్లుల్లి, పెరుగు (పుల్లగా ఉండరాదు) వేసి బాగా కలిపి కనీసం రెండు గంటలు పక్కనుంచాలి. తర్వాత కడాయిలో నూనె వేసి సాజీరా, యాలకులు, లవంగాలు, చెక్క వేగించి చికెన్ కలిపి రెండు నిమిషాల తర్వాత అరకప్పు నీరు పోసి మూతపెట్టి మీడియం మంటపై చికెన్ 80 శాతం ఉడికించాలి. తర్వాత ఉల్లితరుగు కలిపి మరో 10 నిమిషాలు ఉంచాలి. ఇప్పుడు మిరియాల పొడి, కొత్తిమీర, పచ్చిమిర్చి చీలికలు వేసి గ్రేవీ పూర్తిగా చిక్కబడిన తర్వాత దించి సర్వ్ చేయాలి. అటు బగారా రైస్, ఇటు చపాతీల్లోకి కూడా ఈ గ్రేవీ చాలా బాగుంటుంది.

## ఫోటోలో వున్న వ్యక్తి ఆచూకి తెలిస్తే తెలియచేయండి

చొప్పదండి పోలీసులు



చొప్పదండి /కరీంనగర్ ,మార్చి 20( అక్షరం న్యూస్)

పైన ఫోటోలో ఉన్న చొప్పదండి పట్టణానికి చెందిన 65 సంవత్సరాల వయస్సు గల చీకట్ల కొంరయ్య (కొంరెల్లి) అనే వ్యక్తి మార్చి 20 వ తేదీ గురువారం మధ్యాహ్నం నుండి కనిపించడం లేదని,ఎవరికైనా ఎక్కడైనా కనిపించినా ఈ 8712670766, 9666420769 నెంబర్లుకు సమాచారం ఇవ్వగలరని చొప్పదండి పోలీసులు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు తీర్మానం చేసినందుకు సీఎమ్ చిత్రపటానికి పాలాభిషేకం



చొప్పదండి/ కరీంనగర్,మార్చి 20 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసన సభ ఏకగ్రీవ తీర్మానం చేసినందుకుగాను హర్షం వ్యక్తం చేస్తూ చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహనికి పాలాభిషేకం చేసి పూలమాల వేసిన అనంతరం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ కి, చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ శ్రీ మేడిపల్లి సత్యం కి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి శంకర్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిలుక సంజీవ్, పట్టణ అధ్యక్షులు పాలూరి ప్రసాద్, సొమిడి శ్రీనివాస్, నేరుమట్ల మల్లేశం, తోడేటి డేవిడ్, చిలుముల స్వప్న, ఎలుగు రాజేందర్, కల్లెపెల్లి అజయ్ బాబు,గుండేటి విజయ్,కోలాపూరి శ్రీకాంత్,నల్లాల అఖిల్, మండల నాయకులు,జిల్లా నాయకులు, మాజీ చైర్మన్లు,మాజీ కౌన్సిలర్స్,మాజీ సర్పంచులు, మార్కెట్ డైరెక్టర్లు,కార్యకర్తలు అభిమానులు మహిళ సంఘాలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## ఏబీవీపీ క్రీడోత్సవ్ బహుమతి ప్రధానోత్సవం



చొప్పదండి/ కరీంనగర్,మార్చి 20 (అక్షరం న్యూస్)

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ చొప్పదండి శాఖ స్వామి ఆధ్వర్యంలో వివేకానంద,నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతులను పురస్కరించుకొని జనవరి 28,29,30 తేదీలలో చొప్పదండి లోని కృష్ణవేణి మైదానంలో క్రీడలు నిర్వహించారు. ఈ క్రీడలలో భాగంగా కోకో కబడ్డీ వాలీబాల్ క్రికెట్ లను నిర్వహించారు. ఇందులో భాగంగా విజేతగా నిలిచిన జట్టులకు బహుమతి ప్రధానోత్సవం చేసారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏబీవీపీ కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు , వీణదారి పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు మాట్లాడుతూ చోడో మొబైల్ ఛలో మైదాన్ అంశంతో విద్యార్థులు అంత చదువుల మీద దృష్టి పెడుతూ పూర్తిగా ఆటలకు దూరం అవుతున్నారనీ శారీరక ధృఢత్వాన్ని పూర్తిగా కొల్పోతున్నారన్నారు, తద్వారా మానసికంగా అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని మొబైల్స్ లో ఆటలను తగ్గించి మైదానంలో ఆటలు ఆడాలని స్వామి వివేకానంద స్ఫూర్తిగా తీసుకొని మనమంతా దేశాభివృద్ధిలో ముందుకు సాగాలని అబ్దుల్ కలాం కలలు కలండి సహకారం చేసుకోండి అన్న మాటలు గుర్తు చేస్తూ మన లక్ష్యాలను అధిరోహిస్తూ దేశాన్ని మరింత ముందుకు నడిపించే బాధ్యత యువకుల పైనే ఉందని సందర్భంగా వారు గుర్తు చేశారు. అలాగే యువత నేడు బాధ్యత రహితంగా వ్యవహరిస్తూ ఎంజాయ్మెంట్ అనే నిపంతో డ్రగ్స్ గంజాయి మత్తుమాదకద్రవ్యాలకు అలవాటు పడుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. బట్టి విద్యార్థులు యువత అంతా మైదానం లో క్రీడలు ఆడితే మత్తుమాదకద్రవ్యాలను అవగాహన కలిగి ఉంటారని ఏబీవీపీ ప్రారంభమైనప్పటినుండి స్వామి వివేకానంద మరియు నేతాజీలను ఆదర్శంగా తీసుకొని యువత అంతా ఏకతాటిపై తీసుకువచ్చే విధంగా ప్రతి సంవత్సరం క్రీడలను నిర్వహిస్తున్నారు, వీటిని వినియోగించుకుంటూ యువత మరింత ముందుకు వెళ్లి రాష్ట్ర జాతీయ స్థాయిలలో క్రీడలను ఆడాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం విజేతగా నిలిచిన క్రీడాకారులకు బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో సహకరించిన పీఈటీ లను సత్కరించారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి భీమనాతిని వరుణ్ , జిల్లా ఎస్ఎఫ్.డీ కన్వీనర్ మునగంటి రాజు, స్పోర్ట్స్ కన్వీనర్ జెట్టి సిద్ధార్థ , టౌన్ ఎస్సెఎఫ్డీ కన్వీనర్ మునిగంటి వెంకటేష్ , అజయ్ , వెంకటేష్, శ్రీహరి, వికాస్, సాయి,తదితరులు పాల్గొన్నారు .

# ధాన్యం కొనుగోలుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పన..
- 2 లక్షల 58 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు 344 కేంద్రాల ఏర్పాటు..
- రబీ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 20 (అక్షరంన్యూస్)

రబీ మార్కెటింగ్ సీజన్ లో ఖమ్మం జిల్లాలో రైతులు పండించిన ధాన్యం మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి 2024-25 రబీధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి గత ఖరీఫ్ సీజన్ లో ఖమ్మం జిల్లాలో విజయవంతంగా ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుత అంచనా ప్రకారం రబీ సీజన్ కు సంబంధించి లక్షా 85 వేల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం, 73 వేల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యం, మొత్తం 2 లక్షల 58 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయబోతున్నామని అన్నారు.

గత సీజన్ లో ధాన్యం రవాణా అంశంలో ఎక్కడైనా చిన్న, చిన్న ఇబ్బందులు వస్తే వాటిని పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 344 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, రైతులకు అనుకూలంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ఉండాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. దాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందజేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.ప్రాథమిక అంచనా ప్రకారం ఏప్రిల్ రెండవ వారం నుంచి ధాన్యం కోతలు ప్రారంభమవు తాయని, జిల్లాలో వరి పంట కోతల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకుని వచ్చే షెడ్యూల్ పకడ్బందీగా తయారు చేయాలని, కొనుగోలులో ఎక్కడా ఒత్తిడి లేకుండా క్రమ పద్ధతిలో ధాన్యం తీసుకుని వచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు గ్రామాల వారీగా సన్న రకం ధాన్యం ధ్రువీకరణ చేసి కొనుగోలు కేంద్రం మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ అన్నారు. జిల్లా సరిహద్దుల్లో అవసరమైన చెక్ పోస్టులను ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాల నుంచి మనకు సన్న రకం వడ్లు రాకుండా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, వేయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, మొదలగు వసతులు కల్పించాలని అన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని, చల్లని త్రాగు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకేట్లు పెట్టుకోవాలని అన్నారు.

కొనుగోలు సమయంలో రైతులకు వడదెబ్బ తగిలే అవకాశాలను నివారించాలని అన్నారు. వడదెబ్బ తగిలితే వారికి ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాటు చేయాలని అన్నారు. వేయింగ్, తేమ యంత్రాల పని తీరును చెక్ చేసి సర్టిపై చేయాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్ని సంచులు, అకాల వర్షాల నుంచి పంట కాపాడేందుకు వీలుగా టార్ఫాలిన కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. ప్రతి సెంటర్ వద్ద ఉన్న గన్ని బ్యాగుల వివరాలను నోటీసు బోర్డుపై రాయాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన హామాలీలు ఉండేలా చూడాలని అన్నారు.

ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా రవాణా శాఖ ఇంచార్జ్

అధికారి ఎన్ వి వెంకటరమణ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 18 నుండి 23 వరకు భగత్ సింగ్ వర్ధంతి సభలు..

- ట్రంప్ దురహంకారానికి వ్యతిరేకంగా పోరాడుదాం..
- మోడీ కుహనా దేశభక్తిని ఎండగడదాం..
- దేశ స్వాతంత్ర్యం కోసం నవ్వుతూ ఉరికంభం ఎక్కిన భగత్సంగ్, రాజగురు, సుఖదేవ్ల స్ఫూర్తితో పోరాడుదాం..
- పోస్టర్ ఆవిష్కరణ చేసిన పి.వై.ఎల్, పి.డి.ఎస్.యు.




ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 20 (అక్షరంన్యూస్)

దేశం కోసం నవ్వుతూ ఉరి కంభం ఎక్కిన కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతి సభలు రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల్లో, గ్రామాల్లో, పట్టణాల్లో విస్తృతంగా జరపాలని పి.వై.ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.వి రాకేష్ పి.డి.ఎస్.యు జిల్లా జిల్లా స్టాలిన్ లు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ వర్ధంతి సభలు పోస్టర్ లను గురువారం సింగరేణి మండల కేంద్రంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం కోసం తమ ప్రాణాలను చిరుప్రాయం అర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల త్యాగాన్ని నాటి యువత స్ఫూర్తిగా తీసుకుని పోరాడాలన్నారు. దేశంలో ఉపాధి అవకాశాలు లేక, అమెరికా లాంటి దేశాలకు వెళ్తే, అక్రమ వలస దారులను ట్రంప్ ప్రభుత్వం మన దేశీయులను పట్టుకొని కాళ్లకు సంఖ్యలు వేసి, యుత ఖైదీలను తీసుకువచ్చినట్లు తీసుకువచ్చినా, మోడీ కనీసం ఖండించ లేదన్నారు. దేశ సంపదను అంతా కార్పొరేట్లకు అప్పనంగా అమ్ముతూ స్వదేశీ జపం చేస్తున్న నరేంద్ర మోడీ దొంగ దేశభక్తికి వ్యతిరేకంగా యువత పోరాడాలని పిలుపునిచ్చారు. యువతకి కనీసం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూయించక పోవడం వలన, పక్క రాష్ట్రాలకు, పరాయి దేశాలకు సైతం వలస వెళ్లాల్సి వస్తుందన్నారు. మోడీ ప్రభుత్వంపై విద్యార్థి యువకులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణలో పిడిఎస్యు పి వై ఎల్ నాయకులు రాము వెంకటేష్ మహేష్ రాజు వంశీ లక్ష్మణ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు




రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 20/ అక్షరం న్యూస్ :

ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగానే వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు నరసింహ మాదిగ, జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం మాదిగలు అన్నారు. వర్గీకరణ రాష్ట్ర శాసనసభలో చట్టం కావడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మందకృష్ణ మాదిగల చిత్రపటాలకు ఎమ్మార్పీఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్గీకరణ కోసం ఏళ్ల తరబడి నిరీక్షించిన మాదిగలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేసిందని అన్నారు. వర్గీకరణ కోసం పోరాడిన మందకృష్ణ మాదిగకు మాదిగ ఉప కులాలు రుణపడి ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కే శంకర్రావు మాదిగ, తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ సంఘాల ఉపాధ్యక్షుడు పోతురాజు యాదయ్య మాదిగ, నాన్నగారి రామచందర్ మాదిగ, గడ్డం సామిల్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోరని బాలరాజ్, నాయకులు ఎం ధనుంజయ్, కోరని దయానంద్, కే జంగయ్య, గోల్కొండ రాజ్ కుమార్, ఏ బాబురావు యాదయ్య, పచ్చ నర్సింగ్ రావు, వి నవీన్ మాదిగ, ఎం శ్రీనివాస్ మాదిగ, కే చెన్నయ్య, ప్రీతం రాజ్ మాదిగ, సికిందర్ మాదిగ, మల్లేష్ మాదిగ, ఎడ్లకాడి చంద్రశేఖర్ మాదిగ, బర్ల సుమన్ మాదిగ, కవగుడెం జనార్దన్ మాదిగ, కవగుడెం గౌతమ్ మాదిగ, కమల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీ లో పదవ తరగతి పరీక్షలు వివరాలు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 20 (అక్షరంన్యూస్)

వైరా మండలంలో మొత్తం 4 గు పదవ తరగతి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

1. ప్రభుత్వ ఉన్నత పాఠశాల 151 విద్యార్థులు
2. జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ 167 మంది విద్యార్థులు

3 తెలంగాణ గురుకుల పాఠశాల బాలికలు

టిఎస్ ఆర్ ఎస్ 190 మంది విద్యార్థులు

4. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలు టిఎస్ డబ్ల్యు ఆర్ ఎస్ వైరా 200 మంది విద్యార్థులు

మొత్తం 708 మంది విద్యార్థులతో పై నాలుగు సెంటర్లు ఏర్పాటు చేయటం జరిగింది

ప్రతి సెంటర్ కి ఒక చీఫ్ సూపరిండెంట్ మరియు డిపార్ట్మెంట్ ఆఫీసర్, విద్యార్థులకు అనుగుణంగా ఇన్విజిలేటలు ఏర్పాటు చేసి ఈ రోజు అందరికీ కూడా పరీక్షలు నిర్వహణపై తగుచూచనలు ఇవ్వడం జరిగింది, అలాగే ఎమ్మార్వో కి,

ఎస్సై కి, ఆరోగ్య శాఖ వారికి వైరా మున్సిపల్ కమిషనర్ కి, పోస్టల్ శాఖకు తగు సమాచారాన్ని ఇవ్వడం జరిగింది. అట్లే విద్యార్థులు తల్లిదండ్రులకు కలెక్టర్ సూచించినటువంటి సూచనల్ని తెలియజేశారు. పరీక్షలు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించుకోవడం జరుగుతుంది కాబట్టి విద్యార్థులందరూ కూడా సమయానికి హాజరై వారికి ఎలాంటి చేసినటువంటి సెంటర్ నందు ఏ రూములోనైతే నెంబర్ అలాట్ చేశారు అక్కడే కూర్చుని పరీక్ష రాసి రాయవలసి ఉంటుంది కాబట్టి విద్యార్థులు అందరూ కూడా తప్పకుండా ఎటువంటి అనుమానాలు తావు లేకుండా మంచిగా పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావాల్సిందిగా కోరుతున్నాం అట్నే తల్లిదండ్రులు కూడా తమ తమ పిల్లలకి పరీక్ష సెంటర్ దగ్గరకి సమయానికి అనుగుణంగా పంపించి పరీక్షలు రాయించుకోవాల్సిందిగా కోరుతున్నాం జిల్లా కలెక్టర్ , జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల ప్రకారం అన్ని ఎటువంటి అవకతవకలకు అనుమానాలకు తావు లేకుండా పూర్తి ఏర్పాట్లను పూర్తి చేసుకోవడం జరిగిందని తెలియజేశారు.

## ఖమ్మం సిసిఎస్ పోలీస్ స్టేషన్ ముగ్గురుపై నందు కేసు నమోదు..

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ 20 (అక్షరంన్యూస్ )

నాయుడుపేట ఖమ్మం రూరల్ మండలానికి చెందిన మానుకొండ శ్రీనివాస్ అనునతను మరియు పోలేపల్లి గ్రామం ఖమ్మం రూరల్ మండలం కు చెందిన వెలుతురు శ్రీనివాస్ అనునతను రఘునాధపాలెం రెవిన్యూ గ్రామంలో లేని ఇళ్ల స్థలాన్ని ఉన్నట్టుగా చూపించి పాకబండ బజార్ బోనకల్ ఎక్స్ రోడ్ ఖమ్మం కి చెందిన కాకుమాని రామారావు అను అతనికి 200 గజాల ఇళ్ల ప్లాటును మోసపూరితంగా అమ్మి 118 లక్షల రూపాయలు తీసుకొని ఉద్దేశపూర్వకంగా మోసగించినందున, అదేవిధంగా మానుకొండ శ్రీనివాస్ మరో ముగ్గురిని ఖమ్మంలో ఎవరికో చెందిన ఇళ్ల స్థలాన్ని తనవిగా చూపించుకొని వారి వద్ద నుండి డబ్బులు తీసుకొని మోసగించినందున ఖమ్మం సిసిఎస్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయబడినందున ఈరోజు వారిద్దరిని అరెస్టు చేసి న్యాయస్థానం ముందు రిమాండ్ నిమిత్తం పంపనైనది సీఐ ఉస్మాన్ షరీఫ్ రఘునాథ పాలెం తెలిపారు.

## తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి వైద్య శిబిరం విజయవంతం..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 22 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఆర్బి ఎస్కె వైద్యుల ద్వారా ప్రాథమికంగా కంటి పరీక్షలు చేసి వారిలో దృష్టిలోపం ఉన్నవారిని సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లి పరీక్ష చేయించడం జరిగినది .వారిలో 22 మందికి మన తల్లాడ మండలం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు కళ్ళజోళ్ళు ఖమ్మం వైద్య శాఖ ద్వారా రావటం జరిగినది. వాటిని ఈరోజు తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఐ రత్న మనోహర్ మరియు ఆర్ బి ఎస్ కే వైద్యులు డాక్టర్ శిరీష గార్లు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్, హెల్త్ సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య లు పాల్గొన్నారు.

## మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ

**ఎమ్మెల్యే తో చర్చించిన మాజీ కౌన్సిలర్లు**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 20/ అక్షరం న్యూస్ :

మణికొండ మున్సిపాలిటీలో ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న తమ దృష్టికి తేవాలని సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైతే ఎమ్మెల్యేతో చర్చిస్తామని మాజీ కౌన్సిలర్లు అన్నారు. గురువారం మాజీ కౌన్సిలర్లు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం స్థానికంగా అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే వారితో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న తమ దృష్టికి తేవాలని పరిష్కారానికి చర్యలు తీసుకుందామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రజలకు అండగా ఉంటూ మంచినీరు, రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా తనకు తెలియజేస్తే అధికారులతో మాట్లాడి పరిష్కరించేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు మాజీ కౌన్సిలర్లు వివరించారు.

## రాజభూపాల్ గౌడ్ ను కలిసిన అత్తాపూర్ బిజెపి నాయకులు



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 20/ అక్షరం న్యూస్ : రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షుడిగా పంతంగి రాజగోపాల్ గౌడ్ నియమితులు కావడంతో అత్తాపూర్ డివిజన్ బిజెపి నాయకులు చేవెళ్ల కన్వీనర్ మల్లారెడ్డి, కృష్ణ, విజయ్ కుమార్, మల్లేష్ యాదవ్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. రూరల్ జిల్లా అధ్యక్షునిగా పంతంగి రాజగోపాల్ గౌడ్ నియమితులు కావడం సంతోషంగా ఉందని అన్నారు. ఆయన పార్టీ బలోపేతానికి మరింత చొరవతో పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం..

- వ్యవసాయ రంగంపై కార్పొరేటర్ల కన్ను..
- జై కిసాన్ జై జవాన్ స్దానే జై అదాని జై అంబానీ.
- మోడీ హామీలు నీటి మూటలే ..
- రైతు సంఘం మహాసభను ప్రారంభించిన భాగం



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 20 (అక్షరంన్యూస్)

పోరాటాల ద్వారానే రైతంగా వ్యవసాయ రంగ సమస్యల పరిష్కారం అవుతాయని పోరాటాలు లేకుండా పరిష్కారం కావని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు తెలిపారు. వ్యవసాయ రంగ సమస్యలు పరిష్కరించకుండా వ్యవసాయ రంగం సంక్షోభం వీడదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా 21వ మహాసభ గురువారం వైరాలో కమ్మవారి కళ్యాణ మండపం నందు జరిగింది. మహాసభల ప్రారంభం సూచికంగా రైతు సంఘం పతాకాన్ని సీనియర్ నాయకులు బండారుపల్లి ముత్తయ్య ఆవిష్కరించారు అమరవీరుల స్థూపాన్ని భాగం ఏ మంత్రం ఆవిష్కరించగా ఫోటో ఎగ్జిబిషన్ను రాష్ట్ర నాయకులు జమ్ముల జితేందర్ రెడ్డి ప్రారంభించారు. దొండపాటి రమేష్ పుచ్చకాయ వెంకటేశ్వర్లు ,జక్కుల రామారావు, బానోత్ రవి అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా భాగం ఏ మంత్రం మాట్లాడుతూ ఎన్నడూ లేని మునిపెన్నాడు లేని రీతిలో భారతదేశ వ్యవసాయరంగా సరికొత్త సవాల్ నిదురుకుంటుంది అన్నారు .75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో రైతు ఆత్మహత్యలు ఆగడం లేదన్నారు ,తోల్లినాళ్లలో వ్యవసాయరంగానికి ప్రాధాన్య వ్యవసాయ రంగానికి ప్రాధాన్య ఇచ్చినప్పటికీ రాను రాను ప్రాధాన్యత తగ్గించారని మోడీ పాలల్లో నిర్లక్ష్యంతో పాటు మొత్తం వ్యవసాయ రంగాన్ని కార్పొరేటర్లకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతుందన్నారు.18 శాతంజిడిపి గల వ్యవసాయం రంగంపై కార్పొరేటర్లు కన్ను పడిందని హేమంత్రో ఆరోపించారు. లాల్ బహుదూర్ శాస్త్రి జై కిసాన్ జై జవాన్ నినాదం ఇస్తే ఇప్పటి పాలకులు జై అధని జై అంబని అంటున్నారు ,766 మంది రైతులు బలిదానం తర్వాత నల్ల చట్టం అమలుపై వెనకడుగు వేసిన మోడీ ఇప్పుడు దొడ్డి దారుణ అమలు చేసే ప్రయత్నాలు చేస్తున్నాడు అన్నారు 75 సంవత్సరాల స్వతంత్ర దేశంలో ఇప్పటివరకు కేవలం 36% భూమికి మాత్రమే సాగునీరు అందిస్తున్నారని 64% భూమిలో సాగు వరసాధారం ద్వారా జరుగుతుందన్నారు కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా బ్యాంకుల జాతీయకరణ జరిగిందని అవే బ్యాంకులు ఇప్పుడు రైతులకు రుణాలు ఇవ్వకపోగా కార్పొరేటర్ల సేవలో బ్యాంకులు ములుగు తేలుతున్నాయి అన్నారు 16.5 లక్షలు కోట్ల రూపాయల కార్పొరేటర్ల రుణాలను రద్దు చేశారని రైతుల రుణాలు రద్దు విషయంలో కొరికి పెట్టారని కనీసం రైతు రుణాల పట్ల ఈ ప్రభుత్వం కనీసం స్పందించడం లేదన్నారు స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని రైతు సంఘం అనేక పోరాటాలు నిర్వహించిందని హేమంతరావు తెలిపారు గిట్టుబాటు ధరలు వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన పెట్టుబడికి 50% కలిపి మద్దతు ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు వంద రోజుల్లో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి పదిహేను గడిచిన ఒక్క హామీని నెరవేర్చలేదు అన్నారు సాగు గిట్టుబాటు కాక రైతులు అసంఘటిత కార్మికులు గా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఆదాయన రెట్టింపు చేస్తామని చెప్పి మోడీ ప్రభుత్వం కనీస చర్యలు చేపట్టలేదు అన్నారు మోడీ పంటల బీమాను అమలు చేస్తే కార్పొరేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు మాత్రమే లావు పడ్డాయి అన్నారు మొత్తం ఇన్సూరెన్స్ కంపెనీలకు అరవై రెండు వేల కోట్ల రూపాయల లాభాలు రాగా అంబానీ కంపెనీకి 11 వేల కోట్ల రూపాయలు లాభం వచ్చిందన్నారు ప్రపంచంలో ఆహార ఇతర ఉత్పత్తులకు సంబంధించి ప్రథమ ద్వితీయ స్థానాల్లో ఉన్న ఉత్పాదిక శాతాన్ని పరిశీలిస్తే మిగిలిన దేశాల కంటే తక్కువగా ఉందన్నారు వ్యవసాయ రంగానికి పోవడం పరిశోధనలు జరగకపోవడమే దిగుబడులు తగ్గినందుకు కారణం మరి ఏ మంత్రం తెలిపారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 15 గడిచిన వ్యవసాయ రంగ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కాలేదన్నారు కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం కూలేశ్వరంగా మారిందన్నారు సిపిఐ పోరాట ఫలితంగా దుమ్ముగూడెం ప్రారంభమైతే ఇప్పుడు పేర్లు మార్చి తీవ్ర జాప్యం చేస్తున్నారని హేమంతరావు ఆరోపించారు. సీతారామ ప్రాజెక్టు భయం పెరుగుతుంది తప్ప ప్రాజెక్టు పూర్తి కావడం లేదన్నారు ప్రజల సొమ్ము ముత్యాదారుల పాలవుతుందన్నారు తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ రైతు భరోసా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఏమంటారు అన్నారు రైతుల ఆగ్రహానికి గురైన ఏ ప్రభుత్వం మనకూడా సాధించలేదు అన్నారు చైతన్య కలిగిన తెలంగాణ రైతంగం సమస్యల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా సిపిఐ రైతు సంఘం నాయకులు ఎర్రబాబు మెడికంటి వెంకటరెడ్డి జాగర్లమూడి రంజిత్ యామాల గోపాలరావు ఏపూరి లతా దేవి సింగ్ నరసింహారావు తోట రామాంజనేయులు ఏపూరి రవీంద్రబాబు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు బానోతు రామకోటి అమర్ నేను వీరభద్రం ముందరపు రాణి ఏలూరు భాస్కరరావు భాగం ప్రసాద్ కూచిపూడి రవికుమార్ బెజవాడ రవి పగడాల మల్లేష్ ఇటికల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలి

**సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్కిల్ కార్యాలయం ముందు ధర్నా చేసిన సిపిఎం**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 20/ అక్షరం న్యూస్ :

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్రకుమార్ అన్నారు. గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ మండల నాయకులు ఎన్ జంగయ్య, బచ్చలకూర స్వామి, వెంకటయ్యల అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రుద్రకుమార్ మాట్లాడుతూ.. స్థానికంగా అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు. తాము నిర్వహించిన సర్వేలో బస్సుల సమస్యలు సిసి రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు, రోడ్లు, పార్కుల సమస్యలు ఉన్నాయన్నారు. పల్లె చెరువు, దౌలత్ చెరువు, ఇండోర్ స్టేడియం, ఓడెం గడ్డ నుంచి వట్టెపల్లికి నిర్మిస్తున్న ఫ్లైఓవర్ నిర్మాణం, రోడ్డు ప్యాచ్ వర్క్, కృష్ణమ్మ గుట్ట, శివరాంపల్లి చెరువు ప్రభుత్వ ఆస్తులను రక్షించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అంతేకాకుండా ఆట స్థలాలు పార్కులలో నిర్మించాలన్నారు. గృహ జ్యోతి గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇల్లు, పింఛన్లు, రేషన్ కార్డుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. పేదలు పింఛన్ల దరఖాస్తు చేసుకొని ఎదురుచూస్తున్నారని, ఇంకా అవి మంజూరు చేయడం లేదని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సర్కిల్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ గౌడ్, చంద్రకళ, మంగమ్మ, పద్మ, శ్రీశైలం, మణెమ్మ, సతీష్ యాదవ్, మేరీ, లక్ష్మమ్మ, భాగ్యమ్మ, తిరుమలేష్, అనిత తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా పదవ తరగతి పరీక్షలు

**రంగారెడ్డి జిల్లా డిఇఓ సుశీంద్రరావు**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 20/ అక్షరం న్యూస్ :

రంగారెడ్డి జిల్లాలో పదవ తరగతి పరీక్షలలో పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుశీంద్ర రావు తెలిపారు. శుక్రవారం నుంచి జరిగే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు గురువారం ఆయన రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి సిపిఎస్ ప్రైమరీ పాఠశాలకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను మధ్యాహ్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిఇఓ మాట్లాడుతూ.. పదవ తరగతి పరీక్షలు జరిగే క్రమంలో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పలు ఆదేశాలను జారీ చేశామన్నారు. వేసవి దృష్ట్యా మంచినీటి సౌకర్యం, ప్రతిరూములో ఫ్యాన్లు, తగిన ఫర్నిచర్, లైట్లు ఏర్పాట్లు చేయమని అధికారులను ఆదేశించామన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే పాఠశాల సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కిషన్ నాయక్, రాజేంద్రనగర్ జోనల్ సెక్రటరీ గంగ్యానాయక్, సుదర్శన్, జంగయ్య, నరసింహ చారి, వెంకటయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 20/ అక్షరం న్యూస్ :

గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో యువ ఇంజనీర్ మృతి చెందిన సంఘటన నార్సింగి పోలీస్ స్టేషన్లో చోటుచేసుకుంది. జె పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యువ ఇంజనీర్ నవీన్ చారి మొదటి రోజు ఉద్యోగంలో చేరి పనులు పూర్తిచేసుకుని ఇంటికి తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో కోకాపేట్ టీ గ్రిల్ వద్ద బైక్ ను గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో లభించాలి అక్కడికక్కడే కూప కూలిపోయాడు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నవీన్ చారిని చికిత్స నిమిత్తం నగరంలోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నవీన్ మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు సంతృప్తినిచ్చే తెలంగాణా రాష్ట్ర బడ్జెట్..

**రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 20 (అక్షరంన్యూస్)

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అభివృద్ధి, సంక్షేమాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై కొత్వాల స్పందిస్తూ తెలంగాణా రాష్ట్రంలో గట్టు ఆర్థిక పరిస్థితులు వున్నప్పటికీ, వాటిని అధికమించే విధంగా లి3,04,965 కోట్ల ప్రణాళికతో బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. బడ్జెట్ మహిళలకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు, %బాజ, బా, దీజ%, మైనార్టీలకు లబ్ది చేకూరేలాలి ప్రవేశపెట్టారని లికొత్వాలలి అన్నారు. లివ్యవసాయ రంగానికి, రైతు భరోసాకు, నీటిపారుదల శాఖలకు పెద్దపీట వేసి రైతుల పట్ల లికాంగ్రెస్ ప్రభుత్వానికి వున్నా చిత్తశుద్ధిని తెలిపింది అని కొత్వాల తెలిపారు.

# తమన్‌ను అన్ ఫాలో అవుతున్న చరణ్

**అదంతా ఉత్తిదే అని తేల్చిన రామ్‌చరణ్**



స్టార్ హీరో రామ్ చరణ్ సంగీత దర్శకుడు తమన్‌ను సోషల్ మీడియాలో అన్‌ఫాలో అయ్యారనే వార్త రెండు రోజుల నుంచి వైరలవుతోన్న విషయం తెలిసిందే. తాజాగా దీనిపై చరణ్ టీమ్ ఓ ఆంగ్ల మీడియాకు క్లారిటీ ఇచ్చింది. ఆ వార్తల్లో నిజం లేదని వెల్లడించింది. రామ్‌చరణ్ మొదటినుంచి సోషల్ మీడియాలో తక్కువ మందిని మాత్రమే ఫాలో అవుతున్నారు. ఆయన కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే ఆయన ఫాలో అయ్యే వారిలో ఉంటారు. చరణ్ సంగీత దర్శకుడు తమన్‌ను అన్‌ఫాలో అయ్యారనే వార్తల్లో నిజం లేదని తెలిపింది. దీంతో ఈ రూమర్స్‌కు చెక్ పడింది. అసలేం జరిగిందంటే.. ఇటీవల తమన్ ఓ ఇంటర్వ్యూలో 'గేమ్ ఛేంజర్' పాటల వ్యూస్ గురించి మాట్లాడారు. యూట్యూబ్‌లో ఈ పాటలకు ఎక్కువ వ్యూస్ రాలేదన్నారు. 'గేమ్ ఛేంజర్' పాటలు అనుకున్న మేర అంచనాలను చేరుకోలేకపోయాయి. ఎందుకంటే అందులోని ఏ పాటలోనూ హుక్ స్టెప్ లేదు. దీంతో ఆడియన్స్‌కు రీచ్ కాలేదు. 'రా మచ్చా..', 'నానా హైరానా', 'జరగండి జరగండి..' ఈ పాటల్లో ఒక్క దాంట్లో కూడా హుక్ స్టెప్ లేదు. అందుకే వ్యూస్ రాలేదు. ఒక్క పాటలో మంచి స్టెప్ ఉంటే ప్రేక్షకులు దానికి కనెక్ట్ అవుతారని అన్నారు. ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి.

## బాలీవుడ్‌కు ఫిక్స్ అయిన తాప్సీ



సొట్ట బుగ్గల సుందరి తాప్సీ పన్నుకు యాక్టింగ్ లైఫ్, కెరీర్ ఇచ్చిందే సౌత్ ఇండస్ట్రీ. ముఖ్యంగా టాలీవుడ్ ఆమెకు స్టార్డ్ డమ్ ఇచ్చింది. ఝుమ్మందినాదంతో ఎంట్రీ ఇచ్చిన ఈ ఢిల్లీ డాల్ ప్రభాస్, ధనుష్, వెంకటేశ్, గోపీచంద్, రవితేజ, మోహన్ లాల్, అజిత్ లాంటి సౌత్ స్టార్లతో జోడీ కట్టింది. అంతలో బాలీవుడ్ రమ్మంటే అక్కడకు వెళ్లిపోయింది. ఇక అప్పటి నుండి మేడమ్‌లో ఒరిజినాలిటీ-బయటకు వచ్చింది. నార్త్ బెల్ట్‌కు వెళ్లి టాలీవుడ్‌పై నోరు పారేసుకోవడంతో స్టార్స్‌తో నటించే ఛాన్స్ పోగొట్టు-కున్నట్లయ్యింది. బాలీవుడ్ వెళ్లాక లేడీ ఓరియెంట్ చిత్రాలతో పాపులర్ అయ్యింది తాప్సీ. పింక్, నామ్ షబానా, తప్పడ్, హసీనా దిల్ రుబా, బద్లా లాంటి సినిమాలో ఆమె ఇమేజ్ ఎక్కడికో వెళ్లిపోయింది. ఈ మధ్యలో తెలుగులో సినిమాలు చేసింది కానీ అవి పెద్దగా ఆడలేదు. ఆనందో బ్రహ్మ తర్వాత చేసిన ఏ తెలుగు సినిమా హిట్ కాలేదు. 2022 తర్వాత మిషన్ ఇంపాజిబుల్ చేశాక టాలీవుడ్ వైపు తొంగి చూడలేదు సొట్టబుగ్గలసుందరి. పూర్తి సేవలు బీటౌన్‌కే అందిస్తోంది. కెరీర్ స్టార్ట్ చేసిన దశాబ్దం దాటిన నార్త్ బెల్ట్‌లో త్రీ ఖాన్స్‌లో కేవలం షారూఖ్‌తో జోడీ కట్టింది తాప్సీ. సీనియర్ల కంటే జూనియర్లే బెటర్ అనుకుందేమో ఎక్కువగా యంగ్ హీరోలతో యాక్ట్ చేసింది. ప్రస్తుతం ఆమె చేతిలో రెండు ప్రాజెక్టులున్నాయి. ప్రతీక్ గాంధీ సరసన హో లడకీ హై కహాన్. ఇస్వాక్ సింగ్‌తో గాంధారీ చేస్తోంది బ్యూటీ. రీసెంట్లీ- గాంధారీ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. త్వరలో నెట్ ఫ్లిక్స్‌లో ప్రసారం కానుంది. మరీ బాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న తాప్సీ.. ఇక టాలీవుడ్ కు టాటా చెప్పేసినట్లేనా..అన్న ప్రచారం సాగుతోంది.




# చిత్రోదయం

## రజనీ స్ఫూర్తితో లూసిఫర్‌లో సన్నివేశం

మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'లూసిఫర్2: ఎంపురాన్. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో ముస్తాబవుతోంది. 2019లో విడుదలై బ్లాక్‌బస్టర్ సొంతం చేసుకున్న 'లూసిఫర్'కు సీక్వెల్‌గా ఇది రానుంది. తాజాగా 'లూసిఫర్'లోని ఓ సన్నివేశం గురించి పృథ్వీరాజ్ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. లూసిఫర్' సినిమా మొత్తానికి మోహన్‌లాల్ ఎంట్రీ సన్నివేశం హైలైట్‌గా నిలిచింది. ఆ సన్నివేశానికి రజనీకాంత్ స్ఫూర్తి అని దర్శకుడు తెలిపారు. 'మోహన్‌లాల్ అంటే ఎవరో చెప్పడానికి లూసిఫర్‌లో ఒక్క సన్నివేశం సరిపోతుంది. ఆ ఎంట్రీ సీన్ మొత్తాన్ని రజనీకాంత్ గురించి విన్న కథను స్ఫూర్తిగా తీసుకొని తెరకెక్కించాను. రజనీ నివాసం ఉండే పోయెస్ గార్డెన్ వీధిలో ఎప్పుడూ ఎలా ఉంటుందో ఒక వార్తా కథనంలో చదివాను. ఆ కథనాన్ని చదివిన తర్వాత రజనీకాంత్‌ని స్ఫూర్తిగా తీసుకొని ఒక సీన్ రాశాను. అదే మోహన్‌లాల్ ఎంట్రీ- సీన్. సినిమాలో దానికి మంచి ఆదరణ లభించిందని చెప్పారు.


రజనీకాంత్‌కు పృథ్వీరాజ్ వీరాభిమాని అని తెలిసిందే. గతంలోనూ ఎన్నో సందర్భాల్లో రజనీకాంత్‌పై తనకున్న అభిమానాన్ని వ్యక్తంచేశారు. 'లూసిఫర్ 2' -ట్రైలర్‌ను కూడా ఆయన మొదట రజనీకాంత్‌కు చూపించారు. రజనీ ఈ ట్రైలర్ చూసి తననెంతో ప్రశంసించారని ఆ మాటలు ఎప్పటికీ మర్చిపోలేనని ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. తాను రజనీ సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం కోసం ఎదురుచూస్తున్నట్లు- చెప్పారు. ఒకసారి ఆ అవకాశం వచ్చినా డేట్స్ సర్దుబాటు- చేయలేక డైరెక్ట్ చేయలేకపోయినట్లు- తెలిపారు.





## మాతృత్వపు మాధుర్యం ఆస్వాదిస్తున్నా

### తల్లిగా షూటింగ్‌లో పాల్గొనడం సవాలే అంటున్న దీపిక

బాలీవుడ్ నటి దీపికా పదుకొణె గతేడాది ఆడబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. తన బిడ్డతో కొంతకాలంగా సరదాగా గడిపిన దీపికా తిరిగి షూటింగ్‌లలో పాల్గొనేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో తల్లిగా తన కుమార్తెతో సమయం గడపడం, చిత్రీకరణలో పాల్గొనడం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఒక తల్లిగా చిత్రీకరణలో పాల్గొనడం అనేది ఎప్పుడూ సవాలే. ప్రస్తుతం నేను నా జీవితంలో మాతృత్వపు మాధుర్యాన్ని ఆస్వాదిస్తున్నాను. ఇకపై షూటింగ్‌లలో పాల్గొనేందుకు సిద్ధమవ్వాలి. నా కుమార్తెకు తల్లిగా నా బాధ్యతలను నిర్వర్తిస్తూనే చిత్రీకరణల్లో పాల్గొనాలి. ఈ విషయంలో సలహాలు ఇచ్చేందుకు ఎంతోమంది మహిళలు ఉన్నారని నాకు తెలుసు. కానీ, ఇది నాకు అతిపెద్ద సవాలుగా కనిపిస్తోంది. దీన్ని ఎలా ఎదుర్కోవాలో ఆలోచిస్తున్నాను. కచ్చితంగా దీన్ని ఎదుర్కొంటాననే నమ్మకం నాకు ఉంది. మాతృత్వం అనేది గొప్ప అనుభూతి. ఇది నేను ఎంచుకొనే సినిమాలపై ప్రభావం చూపుతుందని నాకు తెలుసు. నేను తల్లి కాకముందు కూడా సినిమాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకున్నాను. ఇకపై కూడా అలానే తీసుకుంటాను' అని



దీపికా చెప్పారు. దీపికా చివరిసారిగా 'సింగం అగైన్' లో శక్తిమంతమైన పాత్రలో కనిపించారు. రోహిత్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అజయ్ దేవ్‌గణ్, కరీనాకపూర్‌ఖాన్, రణ్‌వీర్‌సింగ్, అక్షయ్‌కుమార్‌లు కీలకపాత్రలు పోషించారు.



దీనితో పాటు- గతేడాది 'కల్కి 2898 ఏడీ'లో సుమతి పాత్రలో కనిపించి సందడి చేశారు. ప్రస్తుతం దీని సీక్వెల్ పనులు జరుగుతున్నాయి.

## మైదానంలో నాకు అండగా నిలవండి

**ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా**

ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా తమ అభిమానులకు ఓ అభ్యర్థన చేశాడు. ఈ సారి తాను మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు హేళన చేయకుండా అండగా నిలవాలని కోరాడు. బ్యాటింగ్ చేసే సమయంలో.. టాస్ సందర్భంగా మైదానంలోకి వచ్చినప్పుడు తనను ఎంకరేజ్ చేయాలని రిక్వెస్ట్ చేశాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో హార్దిక్ పాండ్యాను సొంత అభిమానులే గేలి చేసిన సంగతి తెలిసిందే. రోహిత్ శర్మను కాదని ముంబై ఇండియన్స్ సారథ్య బాధ్యతలను హార్దిక్ పాండ్యాకు కట్టబెట్టడాన్ని వారు జీర్ణించుకోలేకపోయారు. సీజన్ మొత్తం అతనిపై విమర్శలు గుప్పించారు. టాస్ సమయంలో.. బ్యాటింగ్ చేసేటప్పుడు రోహిత్ అని గట్టిగా అరుస్తూ దారుణంగా అవమానించారు. కెప్టెన్సీ ఆఫర్‌తోనే గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబై ఇండియన్స్‌లోకి వచ్చాడని, హార్దిక్ కారణంగానే రోహిత్ సారథ్యం కోల్పోయాడని ఫ్యాన్స్ ఆగ్రహానికి గురయ్యారు. ఆ సీజన్‌లో ముంబై ఇండియన్స్ దారుణంగా విఫలమై పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. సొంత అభిమానుల చేత ఘోర అవమానానికి గురైన హార్దిక్ పాండ్యా తీవ్ర మానసిక క్షోభను అనుభవించాడు. ఈ విపత్కర పరిస్థితుల నుంచి అద్భుతంగా పుంజుకొని టీమిండియా టీ20 ప్రపంచకప్ 2024, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. మరోవైపు ముంబై ఇండియన్స్ కూడా హార్దిక్ పాండ్యానే కెప్టెన్‌గా కొనసాగించింది. ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభానికి ముందు మీడియాతో మాట్లాడిన హార్దిక్ పాండ్యా అభిమానులను




ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశాడు. 'నేను బ్యాటింగ్‌కు వచ్చినప్పుడు నన్ను ప్రోత్సహించండి. నేను సిక్స్ కొట్టినప్పుడు గట్టిగా అరుస్తూ మరింత మద్దతు తెలపండి. టాస్ కోసం వచ్చినప్పుడు.. బౌలింగ్ చేస్తున్నప్పుడు కూడా నాకు అండగా నిలవండి. వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్ జెర్సీ కలర్ తప్పా మరే రంగును చూడకూడదనుకుంటున్నా. మిమ్మల్ని నేను కోరేది ఒక్కటే.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు. ఈ వ్యాఖ్యలు గతేడాది అతనికి జరిగిన అవమానాన్ని మరిచిపోలేదనే విషయాన్ని సూచిస్తున్నాయి. నిషేధం కారణంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగే తొలి మ్యాచ్‌కు హార్దిక్ పాండ్యా దూరమయ్యాడు. అతని స్థానంలో సూర్యకుమార్ యాదవ్ జట్టును నడిపించనున్నాడు..

# క్రీడోదయం

# బ్రిటన్ పార్లమెంట్ పురస్కారం మరువలేనిది

**సోషల్ మీడియా వేదికగా ఆనందం పంచుకున్న చిరు**



బ్రిటన్ పార్లమెంటు-లోని హౌస్ ఆఫ్ కామన్స్‌లో తనకు జరిగిన సత్కారంపై చిరంజీవి సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ఈ ఆనందం గురించి చెప్పేందుకు మాటలు సరిపోవంటూ.. తన ప్రయాణంలో భాగమైన కుటుంబ సభ్యులు, అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. యూకే పార్లమెంట్ సభ్యులు, మంత్రులు, దౌత్యవేత్తలు, ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో.. నన్ను సత్కరించినందుకు హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది. 'బ్రిడ్జ్ ఇండియా' సంస్థ జీవిత సాఫల్య పురస్కారం నేను అందుకోవడం సంతోషంగా ఉంది. ఈ గౌరవం నన్ను మరింత ఉత్సాహంగా ముందుకెళ్లేలా చేస్తుందని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా సినీ రంగానికి, సమాజానికి చిరంజీవి చేస్తున్న సేవలను గుర్తించి ఆయనకు 'బ్రిడ్జ్ ఇండియా' సంస్థ జీవిత సాఫల్య పురస్కారం అందజేసింది. టాలీవుడ్ నిర్మాణ సంస్థ యువీ క్రియేషన్స్, 'విశ్వంభర' చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపాయి. వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'లో చిరంజీవి నటిస్తున్నారు.

# జాక్ చిత్రం నుంచి కిస్ సాంగ్ విడుదల

**బొమ్మరిల్లు భాస్కర్ దమ్మున్న దర్శకుడన్న సిద్ధూ**



సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా.. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వ ంలో తెరకెక్కుతున్న చిత్రం 'జాక్' . వైష్ణవి చైతన్య కథానాయిక. బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మాణంలో ఏప్రిల్ 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలోని కిస్ సాంగ్‌ను గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందం ఆసక్తికర విషయాలు పంచుకుంది. ప్రతి మనిషికి ఒక గోల్ ఉంటుంది. దాన్ని ఎలా సాధిస్తామనేది ముఖ్యం. అదే ఈ సినిమాలో చూపించారు. ఆడియన్స్‌కు వినోదాన్ని పంచడమే మా ముఖ్య ఉద్దేశం. 'ఆరెంజ్' సినిమాలో ఒక పాత్రలో నటించాను. ఇన్నేళ్ల తర్వాత బొమ్మరిల్లు భాస్కర్‌తో పని చేయడం అప్పటి రోజుల్ని గుర్తు చేసిందని సిద్ధూ జొన్నలగడ్డ అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ ప్రతి హీరో కెరీర్‌లో ఒక ప్రత్యేక పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుంది. నా కెరీర్‌కు టిల్లు పాత్ర అలా గుర్తుండిపోతుంది. రామ్‌చరణ్‌తో కలిసి 'ఆరెంజ్' సినిమాలో నటించాను. భవిష్యత్తులో అవకాశం వస్తే కచ్చితంగా చేస్తాను. ఆయనంటే నాకు చాలా ఇష్టం. నేను దర్శకుడి ప్రతిభ చూస్తాను. ఆయన హిట్ సినిమాలు తీస్తున్నారా, లేదా అని నేనెప్పుడూ ఆలోచించలేదు. బొమ్మరిల్లు భాస్కర్ తీసిన ప్రతి సినిమా కొత్తగానే ఉంటుంది. ఆ నమ్మకంతోనే ఈ సినిమా చేశానని అన్నారు.




# విడాకులు తీసుకున్న చాహల్, ధనశ్రీ

- విడాకులు మంజూరు చేసిన బాంద్రా ఫ్యామిలీ కోర్టు
- ధన శ్రీకి రూ.4.75 కోట్లు భరణం చెల్లింపు



భారత స్పిన్నర్ యజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు తీసుకున్నారు. ముంబయిలోని బాంద్రా ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేసినట్లు చాహల్ తరఫు న్యాయవాది నితిన్ కుమార్ గుప్తా వెల్లడించారు. విడాకుల పిటిషన్ విచారణ కోసం చాహల్, ధనశ్రీ గురువారం కోర్టుకు వచ్చారు. అయితే విడాకులు కోరుతూ ఈ జంట ఫిబ్రవరి 05న ఫ్యామిలీ కోర్ట్?ను ఆశ్రయించింది. తాము పరస్పర అంగీకారంతో విడిపోతున్నందు వల్ల 6 నెలల కూలింగ్ పీరియడ్?ను మినహాయించాలని కోర్టును కోరింది. దీనిని ఫ్యామిలీ కోర్టు తిరస్కరించింది. దీంతో ఈ జంట బాంబే హై కోర్టును ఆశ్రయించగా, పరస్పర అంగీకారం ఉన్నప్పుడు విరామ గడువు అవసరం లేదని ఇటీవల రద్దు చేసింది. విడాకుల పిటిషన్‌పై గురువారం నాటికి నిర్ణయం తీసుకోవాలని ఫ్యామిలీ కోర్టును ఆదేశించింది. ఈ క్రమంలో విచారణ చేపట్టిన కోర్టు చాహల్, ధనశ్రీకి విడాకులు మంజూరు చేసింది. అలాగే ధన శ్రీకి భరణం కింద రూ.4.75 కోట్లు ఇవ్వడానికి చాహల్ అంగీకరించినట్లు సమాచారం. ఈ మొత్తంలో చాహల్ ఇప్పటికే రూ. 2.37 కోట్లు చెల్లించినట్లు తెలుస్తోంది. కూలింగ్ పీరియడ్ పిటిషన్‌ను తోసిపుచ్చినందున భరణం కింద చెల్లించాల్సిన మిగతా మొత్తాన్ని న్యాయస్థానం పరిగణనలోకి తీసుకోవడం లేదని పేర్కొంది. చాహల్, ధనశ్రీ వివాహం 2020లో జరిగింది. సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉండే ఈ జంట గతంలో పెట్టిన పోస్టులు అభిమానులను గందరగోళానికి గురిచేశాయి. సామాజిక మాధ్యమాల్లో వీరిద్దరూ ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడం, ధనశ్రీ తన పేరు నుంచి చాహల్ పదాన్ని తొలగించడం వల్ల వీరు విడిపోతున్నారని వార్తలొచ్చాయి. తాజాగా వారిద్దరికి విడాకులు మంజూరయ్యాయి. కాగా, మార్చి 21నుంచి చాహల్ ఐపీఎల్? టోర్నమెంట్?లో బిజీగా ఉండనున్నాడు. ఈ సీజన్?లో చాహల్ పంజాబ్ కింగ్స్? ఫ్రాంచైజీకి ఆడనున్నాడు. గతేడాది జరిగిన మెగావేలంలో పంజాబ్? రూ.18 కోట్ల భారీ ధరకు చాహల్?ను కొనుగోలు చేసింది..

# బంతికి ఉమ్మి రాయడంపై నిషేధం తొలగింపు

**ఐపీఎల్ కు బీసిసిఐ గ్రీన్ సిగ్నల్**



ఐపీఎల్ 2025 సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభంకానుంది. ఈ క్రమంలో ఫాస్ట్ బౌలర్లకు అనుకూలంగా బీసీసీఐ ఓ నిర్ణయం తీసుకుంది. బంతికి ఉమ్మి రాయడంపై ఉన్న నిషేధాన్ని తొలగించింది. గురువారం ముంబయిలో ఐపీఎల్ కెప్టెన్ల సమావేశం జరిగింది. మెజారిటీ కెప్టెన్‌లు బంతికి లాలజలం రాయడంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలనే ప్రతిపాదనకు అంగీకరించారు. దీంతో బీసీసీఐ తాజా నిర్ణయం తీసుకుంది. బంతిని రివర్స్ స్వింగ్ చేసే క్రమంలో పేసర్లు ఉమ్మిని బంతికి రాస్తుంటారు. ప్రధానంగా టెస్టు క్రికెట్లో దీని ప్రభావం ఎక్కువ. కానీ, కరోనా సమయంలో ఐసీసీ బంతిపై ఉమ్మి రాయడాన్ని నిషేధించింది. తర్వాత ఐపీఎల్‌లోనూ దీన్ని అమలు చేశారు. భారత స్టార్ పేసర్ మహ్మద్ షమి, టిమ్ సౌథీతో పాటు చాలా మంది పేసర్లు ఈ మధ్య ఉమ్మిపై నిషేధాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఐపీఎల్‌లో నిషేధం ఎత్తివేయడం వల్ల ఐసీసీ కూడా ఆ దిశగా చర్యలు తీసుకోక తప్పకపోవచ్చు. కోవిడ్ పరిస్థితుల నేపథ్యంలో సలైవా వాడటంపై నిషేధం విధించారని, ఇప్పుడు పరిస్థితులు మెరుగు పడిన నేపథ్యంలో తిరిగి ఆ వెసులుబాటును కల్పించాలని పలువురు క్రికెటర్లు కోరుతున్నారు. భారత్ వెటరన్ మహ్మద్ షమీ, సౌతాఫ్రికా మాజీ పేసర్ వెర్నన్ ఫిలాండర్, న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ టిమ్ సౌతీ ఈ వెసులుబాటును కలిపించాలని ఐసీసీని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐపీఎల్లో ఈ వెసులుబాటును కల్పించడం, చాలామంది బౌలర్లు ఊరట కలిగించనుంది. నిజానికి టెస్టుల్లో ఈ వెసులుబాటు వల్ల ఎక్కువ ప్రయోజనం కలుగుతుంది. అయితే వైట్ బాల్ క్రికెట్లో కూడా ఎంతో కొంత ప్రయోజనం ఉంటుందనే నేపథ్యంలోనే ఐపీఎల్ యాజమాన్యం ఈ నిర్ణయం వైపు మొగ్గు చూపిందనే టాక్ నడుస్తోంది. ఇప్పటివరకు డీఆరెస్ అంటే డెసిషన్ రివ్యూ సిస్టమ్ ను కేవలం ఔట్, నాటౌట్ , నోబాల్, వైడ్ బాల్ వరకే లీగ్ లో వాడేవారు. ఈ ఎడిషన్ నుంచి హైట్ వైడ్ బాల్ కు కూడా వాడనున్నట్లు తెలుస్తోంది. బ్యాటర్ పై నుంచి బంతి వెళ్లినప్పుడు అది వైడ్ బాల్, అవునో కాదో తేల్చేందుకు డీఆరెస్ ను వాడేందుకు ఆటగాళ్లకు అనుమతి లభించనుంది. ఈ క్రమంలో ఆట మరింత ఆసక్తిగా మారనుంది. తాజాగా ఈ నిబంధన గురించి కూడా మీటింగ్ లో చర్చించే అవకాశముంది. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే, ఈ నిబంధనను అమలు పరిచే అవకాశాలే ఎక్కువగాఉన్నాయి. ఈనెల 22 నుంచి ఐపీఎల్ ప్రారంభమవుతుండగా, తొలి మ్యాచ్ లో డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ తో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు.. కోల్ కతా లోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా తలపడనుంది.

# గాయాలతో ఐపీఎల్ కు దూరమైన పలువురు క్రికెటర్లు



క్రికెట్ ప్రపంచంలో ఐపీఎల్ కు ఉన్న క్రేజ్ గురించి అందరికీ తెలిసిందే. జీవితంలో ఒక్కసారైనా ఈ మెగాటోర్నీలో ఆడదామని ప్రపంచంలోని అందరు క్రికెటర్లు కలలు కంటుంటారు. దీని కోసం వందల సంఖ్యలో ఐపీఎల్ వేలంలో పేర్లు నమోదు చేసుకుంటారు. అయితే లక్కు మాత్రం కొందరినే వరిస్తుంది. అలా వరించిన వారికి కూడా లక్కు ఒక్కోసారి కలిసి రాదు. గాయాల బారిన పడి సీజన్ కు మిస్ అవుతుంటారు.సౌతాఫ్రికాకు చెందిన లీజాడ్ విలియమ్స్ ఈ ఏడాది ఐపీఎల్ మిస్ కానున్నాడు. గాయం కారణంగా తను మెగాటోర్నీ నుంచి తప్పుకున్నాడు. ముంబై ఇండియన్స్ రూ.75 లక్షలకు అతడిని కొనుగోలు చేయగా, ఇప్పుడు అతను దూరమయ్యాడు. అతని స్థానంలో సౌతాఫ్రికాకే చెందిన కార్బిన్ బోష్ ను ముంబై జట్టులోకి తీసుకుంది. గతంలో బోష్.. రాజస్థాన్ రాయల్స్ తరఫున నెట్ బౌలర్ గా సేవలందించాడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో కుడి కాలి బొటనవేలి గాయానికి గురయ్యాడు ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ బ్రైడెన్ కార్స్. వేలంలో అతడిని రూ.1 కోటికి సన్ రైజర్స్ హైదరాబాద్ కొనుగోలు చేసింది. కార్స్ దూరం కావడంతో సౌతాఫ్రికా ఆల్ రౌండర్ వియాన్ ముల్డర్ ను జట్టులోకి తీసుకుంది. తనను రూ.75 లక్షలకు సన్ రైజర్స్ కొనుగోలు చేసింది. ఆఫ్ఘనిస్తాన్ స్పిన్ సంచలనం ఈ సారి ఐపీఎల్ వేలంలో అనూహ్య ధర పలికాడు. రూ.4.80 కోట్లకు ముంబై ఇండియన్స్ అతడిని కొనుగోలు చేసింది. అయితే బ్యాడ్ లక్ తో తను గాయపడ్డాడు. అతని స్థానంలో ఆఫ్ఘనిస్తాన్ కే చెందిన ముజీబుర్ రహ్మాన్ ను ముంబై రూ.2 కోట్లతో జట్టులోకి తీసుకుంది. ఇండియన్ పేస్ సంచలనం ఉమ్రాన్ మాలిక్ కూడా గాయం బారిన పడ్డాడు. మెగాటోర్నీకి కేవలం వారం ముంగిట తను గాయపడి, టోర్నీకి దూరమయ్యాడు. రూ.75 లక్షలతో తనను కోల్ కతా నైట్ రైడర్స్ జట్టు కొనుగోలు చేసింది. అయితే గాయంతో అతను అందుబాటులో లేకుండా పోవడం నిజంగా విచారించతగినదే. గత సీజన్ లో తను అంతంతమాత్రంగానే రాణించాడు. ఐపీఎల్ 2024లో కేవలం ఒక్క మ్యాచ్ సన్ రైజర్స్ తరఫున ఆడాడు. అతని స్థానంలో చేతన సకారియాను కేకేఆర్ కొనుగోలు చేసింది. ఇక ఐపీఎల్ 2025 ఈనెల 22 నుంచి ప్రారంభమవుతుంది. తొలి మ్యాచ్ లో డిఫెండింగ్ చాంపియన్స్ కోల్ కతా నైట్ రైడర్స్ తో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తలపడనుంది. కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో ఈ మ్యాచ్ జరుగుతుంది.

# హెచ్ సీఏలో భారీ అవినీతి..

**రూ.90లక్షలకుపైగా నిధుల దుర్వినియోగం**



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీఏ)లో భారీ అవినీతి జరిగింది. ఉప్పల్ రాజీవ్ గాంధీ స్టేడియానికి సంబంధించి కొనుగోళ్లలో క్విడ్ ప్రోకో జరిగిందని తాజాగా ఈడీ జరిపిన విచారణలో తేలింది. రూ.90లక్షలకుపైగా నిధుల దుర్వినియోగం జరిగినట్లు తెలుస్తోంది. అప్పటి హెచ్ సీఏ వైస్ ప్రెసిడెంట్, ట్రెజరర్ సురేందర్ అగర్వాల్ కుటుంబంతో ఈ కుంభకోణానికి సంబంధాలు ఉన్నట్లు తేలింది. క్రికెట్ బాల్స్, జిమ్ పరికరాలు, బకెట్ కుర్చీల కొనుగోళ్లలో క్విడ్ ప్రోకో జరిగినట్టు గుర్తించింది. కాంట్రాక్ట్ కంపెనీల నుంచి సురేందర్ అగర్వాల్ కుటుంబ సభ్యుల అకౌంట్లకు మనీలాండరింగ్ జరిగినట్టు ఆధారాలు గుర్తించింది. దీంతో సురేందర్ అగర్వాల్, ఆయన భార్య, కొడుకు, కోడలికి చెందిన రూ.51.29 లక్షల విలువైన ఆస్తులను సీజ్ చేసింది. ఈ మేరకు ఈడీ హైదరాబాద్ జోనల్ ఆఫీస్ తాజాగా ప్రకటన వెలువరించింది. భారత మాజీ కెప్టెన్ అజహరుద్దీన్ హెచ్‌సీఏ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలో వైస్ ప్రెసిండెంట్, ట్రెజరర్‌గా సురేందర్ అగర్వాల్ వ్యవహరించారు. వీరి హయాంలో 2019%-%2022 సంవత్సరాలకు గాను బీసీసీఐ నిధులు మంజూరు చేసింది. ఆ నిధులతో ఉప్పల్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో అవసరమైన క్రికెట్ బాల్స్, జిమ్ పరికరాలు, బకెట్ కుర్చీలు, అగ్నిమాపక పరికరాలు పర్చేజ్ చేశారు. అయితే ఈ నిధుల్లో భారీగా అక్రమాలు జరిగినట్టు అప్పటి ఫోరెన్సిక్ ఆడిట్ రిపోర్ట్‌లో వివరాలు బయటకు వచ్చాయి. దీంతో 2023 అక్టోబర్‌లో హెచ్‌సీఏ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఉప్పల్ పోలీసులు నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన ఈడీ.. మనీలాండరింగ్ కోణంలో నిధుల దుర్వినియోగంపై దర్యాప్తు చేసి, వివరాలు సేకరించింది. ఉప్పల్ స్టేడియానికి పరకరాల సప్లయ్ చేసేందుకు సారా స్పోర్ట్స్, ఎక్సలెంట్ ఎంటర్‌ప్రైజెస్, బాడీ డ్రెంచ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలకు కాంట్రాక్టులు ఇచ్చారు. సాధారణం కంటే కుట్రపూరితంగా అధిక ధరలతో లావాదేవీలు నిర్వహించడంతో, ఇలా అక్రమంగా వచ్చిన లాభాలు ఆయా కంపెనీల నుంచి సురేందర్ కుటుంబ సభ్యులకు బదిలీ అయ్యాయి. సురేందర్ భార్య పేరుతో ఉన్న కేబీ జ్యువెలర్స్‌కు, ఆయన కొడుకు అక్షిత్ అగర్వాల్ వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్లకు సారా స్పోర్ట్స్ అకౌంట్ నుంచి రూ.17 లక్షలు జమ అయ్యాయి. అలాగే మరో సంస్థ ఎక్సలెంట్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా అక్షిత్ అకౌంట్‌కు రూ.21.86 లక్షలు డిపాజిట్ అయ్యాయి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609